✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం   సంపుటి : 2   సంచిక : 14   ఎడిటర్ : వై. కనకరాజు   2008 మార్చి 1-15   పేజీలు : 8   వెల : రూ. 5/-

✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.



## విమోచకుడు 2

✶ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

✶ మహోన్నతుడైన దేవుడు తమకు "విమోచకుడనియు" వారు జ్ఞాపకము చేసికొనిరి.

*(గతసంచిక తరువాయి..)*

పారంపర్యాచారాలను గైకొంటూ "పండగ దినాలంటూ" ఎవో కొన్ని రోజులను నిర్ణయించుకొనువారు క్రీస్తును ఘనపర్చుట అసాధ్యం! అట్టివారి వలన లోకానికి వేడుక మాత్రమే. తద్వారాఅనేకప్రశ్నలు ఉత్పన్నమై వాటికి జవాబు చెప్పలేక సతమతమైపోవుట తథ్యం. జాగ్రత్త నువమా! మీరెటువంటి కోవకు చెందినవారోయని మీకై మీరే ఆలోచించుకొనండి. గతించిన రోజుల్ని, అప్పటి అమాయకపు బోధల్ని, దేవుని జ్ఞానాన్ని వివేకంతో అర్థం చేసుకోలేని వారి మాటల్ని బట్టి ఇప్పటి మన జీవితాలు క్రీస్తులో కొనసాగరాదు. ఏది దేవుని దృష్టిలో నిజం? ఏది అబద్ధం? అని బైబిలును గ్రహిస్తూ వివేచించాలి. దేవుని దృష్టిలో అది అబద్ధమైతే ఇప్పటి వరకు మనం ఎన్నాళ్ళు అనుసరించిననూ విడిచి పెట్టుటకు సంకోచించరాదు. ఇన్నాళ్ళు ఇలాగే చేసాంకదాయని ఇప్పుడు మారుటెందుకు అనే ఆలోచనే రాకూడదు. ఎందుకంటే మనం చిన్నప్పుడు చూసినవి ఇప్పుడలాగేలేవు. ప్రతి వస్తువూ దినదినం మార్పు చెందుతూ నూతన పోకడలకు పోతుంది. వాటిని ఇష్టపడుతూ మనం వాడుతున్నాం. దేవుని వాక్యం మాత్రం నిజం తెలిసిన తర్వాతైనా మారుటకు ఇష్టపడాలి కదా! లేకపోతే జీవనంలో అనేక మార్పులకు నూతనత్వానికి ఇష్టపడిన మీరు నా వాక్యం విషయంలో కొత్తకొత్త విషయాలు బయల్పరుస్తుంటే మారరా? అని దేవుడు ప్రశ్నిస్తే మన దగ్గర జవాబుండాలి కదా. కాబట్టి ప్రియులారా లేఖనాల్లో అనేక ఆధ్యాత్మిక మర్మాలు అవుసరాన్ని బట్టి దేవుడు బయల్పరుస్తుంటాడని గ్రహించాలి. వాటిని విభేదించక, చెప్పినవారు చిన్నవారని, పనికిమాలిన వారని సంకోచించక లేఖనాలతో సరి చూడాలి. అవి నిజమైతే వెంటనే మన బ్రతుకుల్లోను, బోధల్లోను లేఖనాను కూలంగా మార్పుకు చోటివ్వాలి. అట్టివారే లోకంలో క్రీస్తుకు మహిమగా జీవించగలరు. తమ కుటుంబాలతో సహా ప్రభువైన యేసుక్రీస్తును మహిమపరచగలరు. అట్టివారి ప్రతిపాపమును అనుక్షణం యేసురక్తంతో కడుగబడి పవిత్ర పరచబడుతుందని గ్రహించాలి. ఇది లేఖనసత్యం క్రైస్తవులందరు ఆచారములను, పాటించక

2లో...


**క్రైస్తవనాడు పేపరు ఏజెన్సీకొరకు సంప్రదించండి. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఏజెన్సీ ఇవ్వబడుతుంది**

మీ పరిసర ప్రాంత వార్తలు తెలియజేయ అవకాశమిస్తున్నాం సద్వినియోగం చేసుకోండి

**మీరే రిపోర్టర్లు!**

# సోనియాగాంధీ ప్రారంభించిన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్

- అంతర్జాతీయ స్థాయిలో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్
- ఇక ప్రసిద్ధనగరాల సరసన హైద్రాబాద్. నిర్ణీత వ్యవధిలో పూర్తిచేసిన జి.ఎం.ఆర్.



*హైదరాబాద్ మార్చి 14 :* ప్రపంచస్థాయిలో గర్వించదగిన ఎయిర్ పోర్ట్‌ను నిర్ణీత వ్యవధిలో నిర్మించిన జి.ఎం.ఆర్. సంస్థ మన ఆంధ్రప్రదేశ్‌కు చెందినదగుట మనం ఎంతైనా గర్వించదగినది. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వహయాంలో నిర్మితమగుచున్న అనేక ప్రాజెక్టుల్లో ఇదొకటి. జలయజ్ఞనం పేరిట మరెన్నో ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. ఎయిర్ పోర్ట్ ప్రపంచ స్థాయిలో నిర్మించ బడుట వలన శంషాబాద్‌కు ఇక ప్రపంచ వ్యాప్త గుర్తింపు వస్తుందనుటలో సందేహంలేదు. ఎయిర్ పోర్ట్‌లో ఏర్పాటు చేసిన అనేక సదుపాయాలు ఇకపై ప్రయాణికుల్ని ఆసాంతం మంత్రముగ్ధుల్ని గావిస్తుంటాయి. మనకు ఇదొకక గర్వకారణంగా నిలుస్తుంది.

అన్ని విధాలా మనకెంతో పేరు తెచ్చే విధంగా నిర్మితమైన ఈ ఎయిర్ పోర్టు డొమెస్టిక్ ప్రాంగణానికి రామారావు పేరుండాలంటోంది టి.డి.పి. అంబేద్కర్ పేరుండాలంటున్నారు కె.ఎ.పాల్. మన దేశంలో ఇంతవరకు ఏ పార్టీ ఆధ్వర్యంలో నిర్మాణమైన వాటికి ఆపార్టీకి వారికి అనుకూలమైన పేర్లు పెట్టుట మనకు తెలిసిందే. అందువల్ల పరిపాలనావకాశం ఉన్నప్పుడే ప్రజోపకరమైన వాటిని నిర్మించి వారికి నచ్చిన పేర్లు వాటికి పెట్టుకొనుటకే ఎవరైనా కృషి చేస్తారన్నది ప్రజల నమ్మకం. ఎవరేం పేరు పెట్టుకున్నా ప్రజలకు అభ్యంతరం ఉండదు! వారికది ఉపయోగపడితేచాలు. దేశప్రగతిని లోకానికి చాటునదైతే చాలనే విజ్ఞులంటారు. అన్నీ తెలిసి అభ్యంతరాలు లేవనెత్తుట ఎవరికి లాభం? ప్రచారం కోసమా? అని ప్రశ్నించే జనానికి జవాబు ఎవరిస్తారు? ఆలోచించాలి!



*కొసమెరుపు : నేటితో కాంగ్రెస్ అధ్యక్షపదవిలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సోనియాగాంధీ.*

**క్రైస్తవనాడుకు ఆంధ్రాఅంతటినుండి చందాలు పంపుతూ ప్రోత్సహిస్తున్నపారకులకు కృతజ్ఞతలు**

**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**VISAKHAPATNAM**

*Affiliated to Senate of Serampore College (SSC)*

Offers Theological Education under *Vision Natives* ministry and trains Godly leaders to serve their nationals. Medium of study is English. Courses begin on June, 2008. Dedicated men and women above 18 years and qualified with pass in 10 +2 or its equivalent can apply.

**COURSES OFFERED**

| | | |
|---|---|---|
| బ్యాచులర్ ఆఫ్ థియాలజీ (బి.టిహెచ్.) Bachelor of Theology (B.TH) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 4 సంవత రాలు 4 Years |
| గ్రాడ్యుయేట్ ఇన్ థియాలజీ (జి.టిహెచ్.) Graduate in Theology (G.TH) | యమ్‌సిటి డిగ్రీ MCT Degree | 4 సంవత రాలు 4 Years |
| సర్టిఫికేట్ ఇన్ థియాలజీ (సి.టిహెచ్.) Certificate in Theology (C.TH) | యమ్‌సిటి డిప్లొమా MCT Diploma | 3 సంవత రాలు 4 Years |
| ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ డివైనిటి (బి.డి.) Integrated Bachelor of Divinity (B.D.) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 5 సంవత రాలు 4 Years |

For Application & Prospectus send Rs. 75/- M.O or Demand Draft to:

The Director, Master's College of Theology, 5 - 7 Kommadi Road, Madhurawada, Visakhapatnam - 530 041, Andhra Pradesh, South India, Phone : 0891-2739803 & 2526342. e - mail: mctvizag@sify.com.

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత**

✶ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

# విమోచకుడు 2



✶ మహోన్నతుడైన దేవుడు తమకు "విమోచకుడనియు" వారు జ్ఞాపకము చేసికొనిరి.

*(మొదటి పేజీ తరువాయి...)*

ప్రతిక్షణం ప్రభువునందు ఆనందించాలి. దేవుని దృష్టిలో అంతా సమానమే. ఆయనకు ఎటువంటి పక్షపాతమునులేదు. అందరూ ఆయనకు సమానులే. మనమే ఒక రోజు మంచిదని ఇంకొక రోజు చెడ్డదని భావిస్తుంటాం. మానవులకు ఆచార వ్యవహారాలు ఎక్కువైపోతాయని భవిష్యత్తు ఎరిగిన దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు పుట్టిన దినం మరణించిన దినం, మరణాన్ని జయించి తిరిగి లేచిన దినం లోక చరిత్రలో మరుగుచేసినట్లు గ్రహించగలం. వాటిని చరిత్రకారుల్తోగాని, ఆనాటి బైబిలు వ్రాసిన వారితో గాని వ్రాయిస్తే ఈ లోకం ఆయన్ను ఆమూడుదినాలే మహాఘనపర్చేది. అవి వ్రాయించకపోయినను ఇంతగా ఘనపరుస్తుంటే అవి వ్రాయిస్తే ఇంకెంత ఘనపర్చేదో ఆలోచిస్తేనే భయమేస్తుంది. క్రైస్తవులు "దినములు" పాటించరాదు.

✶ **మీరు దినములను మాసములను ఉత్సవకాలములను సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.**

పైలేఖనం వ్రాయబడి నేటికి సుమారు 1980సం॥ గతించాయి. మనం ఇప్పటికిని ఆలాగున చేస్తే లేఖనాలను గౌరవించినట్లా? అగౌరపరచినట్లా? మనకై మనం ఆలోచించుకోవాలి.మనం లోకాన యేసు క్రీస్తుకు సాక్షులంగా కనబడాలి. ఆయన సర్వలోకులను వారిపాపాల నుండి రక్షించుటకు శిలువపై చిందించిన తన పరిశుద్ధ రక్తం యొక్క విశిష్టతను ప్రకటించాలి. యేసుక్రీస్తు కోరిన కోరిక అదే! ఆ కోరికను మన బ్రతుకులలో నెరవేర్చితిమా మనం క్రీస్తువారమే!

✶ **మనమును బాలురమై యున్నప్పుడు లోకసంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమైయుంటిమి.**

ఇప్పుడైతే మనం బాలురము కాక క్రీస్తునెరిగి ఆయన మార్గాన్ని అనుసరించువారము. మన కుటుంబాల్ని ఆయనలో పెంచుతున్నవారము. అందునుబట్టి ఆయనచేసిన "మహాఘనకార్యం" అనగా "చిందించిన పరిశుద్ధరక్తం" యొక్క గొప్పతనాన్ని, దాని అవసరతను ఎరుగని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు మనం ఒక్కరమే కాదు గాని మన కుటుంబం యావత్తూ శ్రమించాలి."ప్రతి దినం" ఆ రక్తం యొక్క శ్రేష్టతను లోకానికి తెలియజెప్పాలి.ఏవో కొన్ని దినాలు నామకార్థంగా చేయుట కాదని గుర్తెరగాలి. ప్రభువు అందరకును అటువంటి గొప్ప వివేచన దయ చేయునుగాక! ఆమేన్.

✶ **సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు.**

# మాదిరికరమైన జీవితం

(యవ్వనస్తులకు ప్రత్యేకం!)



శ్రీమతి హెప్సీబా సుభాకర్

మనము అంత్యదినములలో జీవిస్తున్నాము. దేవుని మహాకృపను బట్టి ప్రభువు తన అమూల్యమైన కృపతోను, ఆయన మహావాత్సల్యముతోను మనల ను జ్ఞాపకం చేసుకొని దిన దినము మన ఆయుష్యును పొడిగిస్తున్నారు. ఎందు కంటే ఆయన మన యెడల అమూల్య మైన తన చిత్తాన్ని సంకల్పాన్ని కలిగియున్నారు. గనుక మనము రోషము కలిగి మన యవ్వన ప్రాయాన్ని ప్రభువు పనిలో ఆయన చిత్తాన్ని చేయడానికి ఉపయోగిద్దాము. ఎందుకంటే ప్రభువైన యేసు మన అందరి కొరకు తన జీవితాన్ని అర్పించాడు. తన యవ్వనకాల రక్తాన్ని మన అందరి పాప శాపాల నుండి విడిపించడానికి ధారపోసారు. మన కొరకు నలుగగొట్టబడ్డారు. మన కొరకు శ్రమలననుభవించారు.

మనకొరకు ఇంతత్యాగం చేసిన ప్రభువు కోసము నువ్వు నేను మన అందరము ఏమి చేయగలుగుతున్నాము? ఎంతవరకు చేయగలుగుతున్నాము? అని ప్రశ్నించుకుందాము! దేవుడు మనకిచ్చిన ఆరోగ్యాన్ని, ఆయుష్యును, సమయమును సజీవయాగముగ సర్వాంగ హోమముగా ఆయనకు సమర్పించుకుందాము.

ప్రియ యవ్వనస్తులారా పరిశుద్దుడైన పౌలు తిమోతీకి ఇలా వ్రాస్తున్నాడు.

నీ యవ్వనమును బట్టి నిన్నెవనిని తృణీకరింపనీయకుము గాని మాటలోను, ప్రవర్తన లోను, ప్రేమలోను, విశ్వాసము లోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము.

*1 తిమోతి 4:11,12*

మనము 1వ అధ్యాయం 2వ వచనంలో చదివితే పౌలుగారు తిమోతీకి ఎంతో ప్రేమతో అనునయముగా సంబోధిస్తున్నారు. విశ్వాసము ను బట్టి నా నిజమైన కుమారుడగు తిమోతీకి శుభమని చెప్పి వ్రాయునది అని అంటు న్నారు. రెండవ పత్రికలో నా ప్రియ కుమారుడగు తిమోతీకి అని హృదయ పూర్వకముగా పిలుస్తునట్లు మనకు కనబడుచున్నది. ప్రియ యవ్వన బిడ్డ ఆ సేవకుని ద్వారా తిమోతి అంత ఆశీర్వా దకరంగా పిలవబడుతున్నాడంటే పౌలు గారి మనస్సును ఆకట్టు కునేటటువంటి మంచి ప్రవర్తన మంచి పనులు మంచి స్వభావ లక్షణాలు తిమోతి సంపూర్ణంగా కలగి యుండాలి కదా. మరి నీగురించి నీ సంఘకాపరి ఇలాంటి మంచి సాక్ష్యము ఇచ్చే విధముగా నువ్వు జీవిస్తున్నావా? సంఘములో ప్రతి ఒక్కరు ఇలా ఉండాల ని ప్రతి సంఘకాపరి ఆశకలిగి యుంటారు. మరి వారి ఆశ తీర్చగల సామర్ధ్యము నువ్వు కలిగియు న్నావా? నీ యవ్వనము బట్టి నిన్ను ఎవ్వరు తృణీకరించకూడదని అంతే కాకుండా విశ్వాసులకు మాదిరిగా ఉండాలని పౌలు హెచ్చరిస్తున్నారు.

***మాట*** : మొదట నీ నోటి మాట విషయములో జాగ్రత్తగా ఉండమని వ్రాయబడి ఉన్నది. ఎవ్వరితోను మాట విషయములో తృణీకరింపబడకూడదు. మన మాట ఉప్పు వేసినట్లు రుచికరముగా ఉండాలి. మన మాట మన జీవితాన్ని ఎదుటివారి జీవితాన్ని కట్టేదిగా ఉండాలి. మనం మాట్లేడే ప్రతి మాట ఆదరించేది గాను ఓదార్చేది గాను ఇతరులను బలపర చేదిగాను ఉండాలి.

***ప్రవర్తన***: ప్రవర్తనలో పైకి ఒకలా లోపల ఒకలా ఉండే వేషధారణ ప్రమాదకరమైనది. మన స్వబుద్దిని ఆధారము చేసికొనక మన ప్రవర్తన అంతటిపైన ఆయన అధికారమునకు అప్పగిస్తే ఆయన పరిశుద్ధాత్మాభిషేకము ద్వారా మనలను నడిపిస్తారు. అప్పుడు మన ప్రవర్తన ప్రభువుకు మహిమ తెచ్చేదిగా ఉంటుంది. యోసేపు పోతిఫరు దగ్గర ఉన్నప్పుడు యోసేపును బట్టి ఆ గృహము దీవించబడింది పోతిఫరు భార్య యొక్క ప్రవర్తన అసభ్యకరంగా ఉన్నప్పటికి యోసేపు ఆ శోధనకు గురికాకుండా దేవుని ఆత్మచేత భద్రపరచబడ్డాడు.

***ప్రేమ*** : నీ ప్రేమ నిస్వార్ధమైనదై ఉండాలి.ఇతరుల నుండి ఏవిధమై నది ఆశించకుండా నీవు నిజమైన క్రీస్తు ప్రేమను కనపరచు. అందుకే పౌలు గారు తిమోతికి ఇలా వ్రాస్తు న్నారు. పవిత్ర హృదయము నుండియు మంచి మనస్సాక్షి నుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమ అని వ్రాయబడిఉన్నది. ఇలాంటి ప్రేమ నీవు కలిగిఉంటే ఇతరుల నుండి ఏమి ఆశించవు. ఈ ప్రేమ నీవు కలిగి ఉంటే కూడ నీవు తృణీకరింప బడవు.

***విశ్వాసము***: జీవము గల దేవుని పట్ల నీవు సంపూర్ణమైన విశ్వాసము కలిగి ఉండాలి. యోసేపు బానిసత్వములో ఉండి కూడ ఏ విధమైన విశ్వాసము కోల్పోలేదు. దేవుడిచ్చిన కలలను నమ్మాడు గనుకనే బానిసగ ఉండికూడ ఫరో దగ్గర నమ్మక ముగ పనిచేయగలిగాడు. ఆశీర్వదించబడ్డాడు. తను ఆశీర్వదించబడడమే కాకుండా ఐగుప్తీయులకు, తన స్వజనాం గానికి ఆశీర్వాదకరంగా ఉన్నాడని వ్రాయబడింది విశ్వాసము లేకుండా దేవుని కిష్టులై ఉండుల అసాధ్యము కనుక నిరీక్షణతో కూడిన విశ్వాసము మనకు అవసరము.

***పవిత్రత*** : ఇహలోక మాలిన్యము మనకంటకుండా ఈలోక సంబంధమైన శరీరాశ నేత్రాశ జీవపుడంబముల నుండి ఎప్పటికప్పుడు ప్రభువు పరిశుద్ధ రక్తములో మనల్ని పవిత్రపరచమని ప్రభువు కృపను అను క్షణం ప్రసాదించమని అడగాలి. ఇంద్రియ నిగ్రహాము గల ఆత్మనే దేవుడు మనకు ఇచ్చారని వాక్యము చెప్పు తుంది కనుక పవిత్రత విషయములో ఎవరు మనలను తృణీకరించకుండా దేవుని వాక్యము ద్వారా మన జీవితాన్ని కట్టుకుందాము.

ఈ దినాల్లో విస్తారమైన సెల్ ఫోన్ సంభాషణల ద్వారా యువత వారి అమూల్యమైన సమయాన్ని వ్యయ పరుస్తున్నారు. అంతేకాకుండా దుష్టసాంగత్య ము మంచినడవని చెరుపుతుంది. అని వాక్యము వ్రాయబడిఉన్నది. సెల్ఫోన్ సంభాషణ విస్తారమైన దోషకార్యాలకు దారితీస్తున్నది. చెడు స్నేహాలు మనలను దేవునికి దూరంచేసి నరకానికి సమీపం చేస్తాయి.

ప్రియ యవ్వనస్తులారా దేవుని లేఖానాలకి లోబడి దేవుని ఆత్మకు మిమ్ముని మీరు అప్పగించుకోండి. దేవుడు మిమ్ములను సర్వ సత్యం లోనికి నడిపిస్తారు -ఆమేన్

**సూక్తి: ❁ విధిని జయించిన వాడు ఏనాటికైనా నారాజ్యాన్ని జయిస్తాడని వాఖ్యానించినవాడు గోబెల్స్**


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. పంపుతారు కదూ!

ఇప్పటికే పై విధంగా అనేకులు సహకరించుట ద్వారా సువార్త చేయువారిలో వారూ వున్నారని, మరెందరికో సాక్ష్యమిస్తూ, ఇంకొందరిని కూడా క్రైస్తవనాడు ఫ్యామిలీగా మారుస్తున్న వారి అభిమానానికి మా జోహార్లు. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా

*Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 . Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

ఫోన్స్ : 9346960601,9849134647 9393121588, 9866113513


**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి :2 సంచిక :14 మార్చి 1-15, 2008



# పొగడ్త దుష్ప్రచారం!

ప్రియమైన దేవుని వారలారా !

లోకంలో తమ తరమువారికి మేలు చేయాలన్న సత్సంకల్పం కలిగిన వారెందరో. వారు చేయు మేలులను బట్టి వారిని ఆశ్రయించువారికిని కొదువుండదు. మేలు చేయాలంటే కాస్తోకూస్తో లోకంలో డబ్బు లేదా పలుకుబడి అవుసరం. అవి ఉన్నవారిలో కొందరు పొగడ్తకు తాము అర్హులమా కామా అన్న విషయం ఎల్లప్పుడు బేరీజు వేసుకుంటుంటే బ్రతుకు కాలమంతా తమ తరము వారికి మేలు చేయగలరు. లేని యెడల స్వాతిశయపూర్ణులై ఎవరైనా మంచి చెప్పినా వినే స్థితిని దాటిపోతారు. తద్వారా తమ పతనాన్ని తామే కోరితెచ్చుకుంటారు! మన క్రియలవలన లోకానికి మంచేమైనా జరిగితే అది దేవునికే ఆపాదించుట "ఉత్తమ లక్షణం". దేవుడే తమ యందుండి ఈ క్రియలన్ని జరిగించు చున్నాడని ఆయనకే ఘనతా మహిమా ప్రభావములని స్తోత్రములు చెల్లించుట ఆస్తికుల్లో కనబడే " సర్వోత్తమ లక్షణం". ఆస్తికులను ఎవరైనా పొగిడితే ఆపొగడ్తను దేవునికే అపాదిస్తారు. అలాగునచేయుటను దైవకృప పొందుతూ వారి కుటుంబాలను ఆశీర్వదించబడునట్లు చేసుకుంటారు.ఈ విషయమై అనేక లేఖనాలు బైబిల్లో కన్పడతాయి. తద్విరుద్ధంగా పొగడ్తలకు మనకు మనమే పాత్రులంగా ఎంచుకుంటే ఒకనాటికి మనం అదే మనుష్యుల వల్ల విమర్శించబడుటకు అవకాశముంటుంది. అందును బట్టి మనమేకార్యం తలపెట్టినా, దాని వలన మనల్ని ఎవరు పొగడినా ఆ పొగడ్తల్లో నిజాయితీ ఎంత? అని ప్రశ్నించుకొనువారముగా ఉండాలి. తమ పబ్బం గడుపుకోడానికి కొందరు అదే పనిగా మనల్ని పొగిడితే వారిని నివారించవలసిన అవుసరత మనదేనని గుర్తించి నివారించాలి. వారిని దేవునినే మహిమపరచమని చెప్పుట దేవుని దృష్టిలో మనకెంతో మేలు చేస్తుంది.

**లోకోక్తి : పొగిడేవాళ్ళకంటే ఎక్కువ దుష్ప్రచారం ఇంకెవరూ చేయలేరు.**
**-నెపోలియన్ హిల్**

**దేవోక్తి : "మేలునుకోరి" 'స్నేహితుడు' గాయములు చేయును.' పగవాడు' "లెక్కలేని" ముద్దులు పెట్టును.** **-బైబిల్**

- ❒ మనము చేసిన పనులను తేలియజేయుటంటే అనేకులను ఆ విధంగా చేయుటకు పురిగొల్పుట.
- ❒ మనము చేసినదానికంటే అధికంగా హెచ్చిస్తూ చెప్పుట పొగడ్త. ఇది క్రైస్తవులకే కాదు ఎవరికి తగదు.

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**



## మీ చందాలు పంపి సహకరించండి

**సూక్తులు**

- ❁ నిన్ను చూసి నవ్వే ప్రపంచాన్ని చూసి నవ్వగలగడమే నీ తొలివిజయం.
- ❁ మనస్సుపోతే పోనీ శరీరాన్ని పోనివ్వకు.సంధించకపోతే బాణం ఏలా చేరుతుంది గమ్యం - కబీర్‌దాస్
- ❁ కుటుంబం కోసం త్యాగం చేసేవాడు ఉన్నతుడైతే, దేశంకోసం త్యాగం చేసేవాడు మహాత్ముడవుతాడు -మహాత్మాగాంధీ

**క్రైస్తవనాడుకు చందాలు కాట్టినవారు తగురీశీదు పొందండి ఏజంటుని ఐడెంటిటీ కార్డు చూపమనండి. మోసం జరగకుండుటకై వెంటనే ఫోన్ చేసి నమోదు చేసుకోండి. -ఎడిటర్.**

**ఫోన్ చెయాల్సిన నెంబర్లు : 9346960601,9393121588, 9849134647,**

**క్రైస్తవనాడులో వచ్చు అడ్వర్టైజ్‌మెంట్లకు స్పందించే ముందు క్షుణ్ణంగా విచార్చిఉకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్నక్లైయిములతో ఈ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

## బైబిల్ × సైన్స్ 25

**✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి**

భూమ్మీద మన జీవితాలలో ఎన్నో విపత్తులను చూస్తుంటాం, వింటుంటాం. విన్నవి మనలను ఎక్కువగా భాదించకపోయినా కన్నులారా చూచినవి మాత్రం ఒకింతైనా బాధపరచుట సహజం. ఎందుకంటే మనం ఉన్నప్రాంతాల్లోనే ఇటువంటివి జరుగుట వలన మనకు బాధనిపిస్తుంది.కొంతమందైతే విన్న వాటి గురించి కూడా చింతిస్తుంటారు. ఆ విపత్తులలో చిక్కుకున్న కుటుంబాలయితే వారి బాధ అంతాయింతాకాదు. వారి ఆర్తనాధాలు ఎంతో మంది గుండెలను కలిచివేస్తుంది. ఈ విపత్తులు జరుగుటకు కారణం మనమేనని అందుకే తగు ప్రతిఫలం పొందుతున్నామని గత సంచికలలో చదివారు. భూమ్మీద కలుగు విపత్తులకు దేవుడు ఒక సమయం సందర్భం పెట్టాడు. భూమ్మీద జరిగే చాలా విపత్తులు తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో జరుగుచుండుట మనమెన్నో సార్లు చూస్తుంటాం. ఉదాహరణకు 2004 డిసెంబర్ 26 తెల్లవారుజామున సుమారు 4-5 గంటల ప్రాంతంలో సునామీ వచ్చింది. సముద్రంలో జరిగిన అలజడి వల్ల సముద్ర తీరాలలో ఉన్న అనేక ప్రాంతాలు కొట్టుకుపోయాయి. ఆ విపత్తులో దేశం నష్టపోయిన జనం మూడున్నర లక్షల మంది. ప్రజలతో పాటు కోట్టాది రూపాయల ఆస్తినష్టం సంభవించిందని మనకు తెలుసు. తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో రావటానికి గల కారణం ఏమిటని ఒకసారి ఆలోచిస్తే......

దేవుడు ఏది చేసిన దానికి సమయం సందర్భాలు ఉంటాయి. వృధాగా దేవుడు ఏ పనిని చేయరు. ఎందుకంటే వృధపరచాడానికి దేవుడు మానవుడు కాదని గ్రహించాలి. ఆలోచన లేకుండా చేసేది మానవుడు. ఆలోచించి చేసేది దేవుడు. ఏపనికైనా తగు ఆలోచన ప్రణాళిక లేక పోతే ఏ పని పూర్తి కాదు. వారు ఎంత ప్రయాసపడినా వ్యర్థమే. దేవుడు మాత్రం ఆలోచించి ప్రణాళిక ప్రకారం చేస్తుండటం బైబిలు చదివిన వారికి ఇట్టే తెలిసిపోతుంది! ఆయన విపత్తులను కలిగించడానికి కారణం బైబిలులో నుండి చదివితే......

**✶ యెహోవా పట్టణములోనుండి పాపము చేయువారినందరిని నిర్మూలము చేయుటకై దేశమందలి భక్తిహీనులనందరిని ప్రతి ఉదయమున నేను (దేవుడు) సంహరించెదను.**

పై లేఖనం బట్టి దేవుడు ఎందుకు తెల్లవారుజామునే సంహరిస్తున్నాడంటే ఆ సమయంలో అందరు నిద్రలో ఉంటారు. పాపం చేసినవారిని వారి పాపాలు సంపూర్తి అయిన తర్వాత ఆ పట్టణములో ఉండకుండ సంహరిస్తున్నారు. నిద్రలోనే చనిపోయిన వారు దేవుని చిత్తప్రకారం నరకానికో పరదైసు వెళ్తారు.దేవుడు మనకు పిల్లలను ఇచ్చుటలో ఒకపద్ధతి పెట్టారు. తీయుటలో ఒకపద్ధతి పెట్టారు. పిల్లలను దేవుడు ఎలా ఇస్తున్నారో చూస్తే......

**✶ తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు.**

**కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థము** దేవుడు పిల్లలను ఇస్తున్నప్పుడు ఆనందపడే మనం అదే పిల్లల్ని దేవుడు తన యొద్దకు పిలుచునపుడు ఎంతో బాధ పడతాము. దేవుడు ఇచ్చిన పిల్లలను లోకాన ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు దేవుని జ్ఞానం తోను, దేవుని యందలి భయభక్తులతోను పెంచాలి.దేవుడు ఇచ్చిన పిల్లలను లోకాన ఉన్నతులుగా గుర్తింపబడుటకు దేవుని జ్ఞానంతో, దేవుని యందలి భయభక్తులతో పెంచాలి. ఆలాగున పెంచినవారు దేవుని చిత్తాన్ని నెరవేర్చిన వారుగా లోకాన గుర్తింపడుదురు.

మనమెలా జీవించాలో, మన పిల్లల్ని ఎలా పెంచాలో సుళువుగా ఎరుగుటకు దేవుని జ్ఞాన గ్రంధమైన బైబిలు ఉంది. అందును బట్టి దేవునికి స్తుతులు చెల్లిద్దాం. దేవునికే మహిమ ఆలాగున యేసుక్రీస్తులో (వాక్యంలో) మనం జీవిస్తూ దేవుడు మనకిచ్చిన వాగ్దాన లేఖనాన్ని మన బ్రతుకులతో నెరవేర్చుకుంటాము. ఆ లేఖనమేమిటో చూద్దామా మరి.....

**✶ ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొను వాడను నేనే.**

వివరణ: వై.ఎల్.రవిరాజు



**బ్రదర్ సి.హెచ్. అర్జునరావు**

**తమ పరిచర్యా వివరాలిస్తూ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు -క్రైస్తవనాడు.**



**బ్రదర్ జోసఫ్ అబ్దుల్లా**

**తమ పరిచనర్యావివరాలిస్తూ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు -క్రైస్తవనాడు.**



# బ్రదర్ పి. యేసుపాదం

## ముఖ్యప్రసంగీకులుగా

# గాజువాక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కూడిక



బ్రదర్ పి.యేసుపాదం  బ్రదర్ తాజుద్దీన్ మసీహ

***ఫిబ్రవరి 29, గాజువాక :*** ప్రతినెల జరుగు విధంగానే ఫిబ్రవరి 29న గాజువాక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కూడిక జరిగింది. కాపర్లందరూ వచ్చి తమ ఐక్యతను కనబర్చారు. క్రమం తప్పని రీతిలో అసోసియేషన్‌ను నడుపుతున్న అధ్యక్షులు ఎస్.రాజు మరియు ఎస్.రవికుమార్‌లు ఎంతైనా అభినంద నీయులు. ఈసారి ముఖ్య ప్రసంగీ కునిగా బ్రదర్ పి. యేసుపాదం (లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ అధినేత) వచ్చారు. తన ప్రసంగంలో ఆయన కాపర్లను బలపర్చు అంశాలను కొన్నిటిని వివరించారు. యేసుక్రీస్తు మనల్ని వెళ్ళమన్నాడు కాని ఆయన మన కోసం ప్రార్ధిస్తున్నాడని చెప్పారు. ఆయన మనల్ని పంపించే దేవుడు మాత్రమే కాదు కాపాడే దేవుడని చెప్పారు. మనం ఆయనకు




సేవకుల సదస్సులో ..... మినిస్టర్ మారెప్ప, విశాఖమేయర్ పులుసు జనార్ధనరావు, ఎమ్.ఎల్.ఎ. తిప్పల గురుమూర్తి రెడ్డి , ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్.రాజు తదితరులు (ఇన్‌సెట్‌లో

ఎదురు రావాలి. ఆయన వస్తున్నప్పుడు ఆయనకెదురుగా నిర్భయంగా వెళ్ళగలగాలి. పేతురు ఆ విధంగా నీళ్ళపై వెళ్ళాడని గుర్తుచేసారు. మనం మునిగిపోకుండా ఆయనే మనల్ని రక్షిస్తాడని చెప్పారు. మన జీవితాల్లో మనమనేక శ్రమల గుండా వెళ్తాము. ఇప్పటికే అనేక సార్లు మీరు వెళ్ళే ఉంటారు అని గుర్తుచేసారు. ఇంకా మీలో శ్రమల గుండా వెళ్ళని వారుంటే వెళ్ళక తప్పదు కంగారు పడకండని ధైర్యపరచారు. మనమలా శ్రమల్లో వెళ్తున్నప్పుడు మనల్ని ఎన్ని విధాలా రక్షింపగలడో చూపుతూ నడిపే దేవుడే యేసుక్రీస్తని చెప్పారు. మనం శ్రమల్లోకి వెళ్ళామంటే ఆయన శక్తిని లోకానికి చూపుటకేయని గుర్తుంచుకోవాలి. మనల్ని రక్షించి ఆయన మహిమ పొందుతారని చెప్పారు. అలా వివరిస్తూ.... "నడిపిస్తాడు నాదేవుడు" అనే పాట పాడి వినిపించారు. నాయకత్వంలో ముందు కెళ్ళాలంటే శ్రమల్లో క్రుంగిపోరాదని హితవు చెప్పారు. కృంగిపోయినవారు నాయకత్వానికి పనికిరారన్నారు. ఒక సంస్థ అభివృద్ధి చెందాలంటే ఆ నాయకుడు భయభక్తులతో ఎంతో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు.కొన్ని నిర్ణయాలు తీసు కున్నపుడు ఎంతో రిస్కుంటుంది. అయినా అవి కార్యరూపం దాల్చి నపుడు ఆనందింపజేస్తాయని చెప్పారు. అపుడే మన అభివృద్ధి లోకానికి స్పష్టంగా కన్పడుతుందని చెప్పారు. నావలో ఉన్న పేతురు తుఫానులో నీటిపై నడుచుటకు దిగుతానని అడిగి దిగుట రిస్కే. అందుకే దేవుడు పేతురుని నాయకునిగా తన సంఘాన్ని కట్టుటకు వాడుకొన్నారని తెలుసుకోవాలి. నేటిదినాల్లో మనం మన సంస్థను, మనకప్పగించబడిన బాధ్యతను ఏవిధంగా భయభక్తులతో నడుపుతున్నామోనని సరిచూసుకోవాలి. ఆ విధంగా మనముంటే ప్రభువుకు మహిమని చెప్తూ ముగించారు. తదనంతరం ఫెలోషిప్ నాయకులు ఎస్. రాజు ఫెలోషిప్‌ను గూర్చియు, వారు చేయు కార్యాలను గూర్చియు వివరించారు. మధ్యాహ్నం భోజనానంతరం రాష్ట్రమంత్రి మారెప్ప ఫెలోషిప్‌ను దర్శించారు. వారి విజ్ఞాపనలు విని తగువిధంగా ప్రభుత్వం స్పందించుటకు తన వంతు కృషిచేస్తానని అభయమిచ్చినట్లు ఎస్. రాజు తెలిపారు. ఫెలోషిప్‌కు అవుసరమైన ఏర్పాట్ల విషయంలోను, మంత్రిమారెప్ప, మేయర్ పులుసు జనార్ధనరెడ్డి, ఎం.ఎల్.ఎ. తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులను ఆహ్వానించుటలో ఫెలోషిప్ ఉపాధ్యక్షులైన తాజుద్దీన్ మసీహ చేసిన కృషిని మరువలేమని, మరువరానిదని కూడిన కాపర్లనేకులు సాక్ష్యమిచ్చారు.



పాల్గొన్న కాపరులు (ఇన్ సెట్‌లో ఎస్.రాజు)

---

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన**

# విజయవంతమైన ప్రార్ధనకు మార్గము



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

తోటి పరిశుద్ధుడా! దేవుని బిడ్డగా మనం చేస్తున్న అతి నీచమైన పాపము వేషధార ప్రార్ధన, అసలు ప్రార్ధనే చేయకపోవడం, ప్రార్ధన చేయకపోవడం రాజ ద్రోహనేరంగా దేవుడు పరిగణిస్తాడు. ప్రార్ధన చేయకపోవడం దేవుని రాజ్యానికి నమ్మక ద్రోహం చేసినట్లే. ప్రార్ధించని విశ్వాసి మందత్వానికి సోమరి తనమునకు బుద్ధిహీనతకు దాసుడు. ప్రార్ధనాలేమి అంటే ఆత్మీయ అంధకారములోనికి ఆత్మీయ బీదరికములోనికి దారిని వేసికోవడం అన్నమాట.

విలాసవంతమైన పాపాన్ని నీ జీవితంలోనికి అనుమతించవద్దని నిన్ను హెచ్చరించుచున్నాను. పావం చేయడానికి ధైర్యం చెయ్యవద్దు.

సౌలు పౌలుగా మారిన విధం ఒక్కసారి ఆలోచించండి. కొంత మంది ఇది ఏదోలా అయింది అనుకుంటారు. సంఘాన్ని హింసించుచున్న పౌలు కొరకు ఎంతమంది విజ్ఞాపన చేసారో వారు గమనించలేక పోతున్నారు. ఆ దినాలలో యెరుషలేములో కూడుకొనిన ప్రతి విశ్వాసి ప్రతి సారి పౌలు కొరకు భారంగా ప్రార్ధించి ఉంచవచ్చు. సంఘము ప్రార్ధించుటను బట్టి దేవుడు పౌలుకు మారుమనస్సును అనుగ్రహించెను. సంఘము ప్రార్ధించకపోయినట్లయితే పౌలు మారుమనస్సు పొందేవాడు కాదేమో! ప్రార్ధించే సంఘాలు జీవించే సంఘాలు ఈ సజీవ సంఘాలు ఎదిగే సంఘాలుగా ఉంటాయి.

దేవుని మహిమార్ధమై మనము ఏదైన చెయ్యాలి అంటే అది కేవలం ఒక్క ప్రార్ధనే. మీరు ఎడతెగక, పట్టుదలతో ప్రార్ధించుమని, మీరే కాక అనేకమందిని ప్రార్ధనలోనికి నడిపించుమని ప్రోత్సహిస్తున్నాను. క్రమబద్దమైన ప్రార్ధనా జీవితం లేకుండా ప్రార్ధనా గుంపులను నడిపించడం గాని, మరొకరికి ప్రార్ధన చేయడం గాని, దేవుని కొరకు పాటలు పాడటానికి గాని ధైర్యం చేయవద్దు, దేవుని సన్నిధిలో ప్రార్ధించకుండా, ఆయనను కలుసు కొనకుండా వట్టిగా, ఖాళీగా సువార్త పరిచర్యకు వెళ్లవద్దని మనవి చేయుచున్నాను. ప్రార్ధన జీవితం లేకుండా సంఘాలలో వాక్యం బోధించినట్లయితే దేవుని ఉద్దేశాలకు మీరు అడ్డ పడుచున్నారన్న మాట. దయచేసి మరలా చెప్పుచున్నాను ప్రార్ధనా జీవితం కలిగి ఉండండి.

## 2. ప్రార్ధనలో ప్రభువైన యేసు

ప్రభువైన యేసు ప్రార్ధనకు తన్నుతాను అప్పగించుకొనెను. ఆయన ప్రార్ధించెను. ఆయన జీవితము మరియు పరిచర్య ప్రార్ధనతో మొదలై, ప్రార్ధనతో కొనసాగించి, ప్రార్ధనతో అంతమైంది. లూకా 2:49- "ఆయన మీరేల నన్ను వెదకుచున్నారు? నేను నా తండ్రి పనులమీద ఉండవలెనని మీరెరుగరా?" ఆయన తన తండ్రి ఇంటిలో ఉండెను. (మార్కు 11:17) తండ్రి ఇంటిలో అంటే ఆయన సందేహం లేకుండా ప్రార్ధించెను. "తరువాత యేసు యోహాను చేత బాప్తిస్మము పొంది ప్రార్ధించుచుండగా పరిశుద్ధాత్మ ఆయన మీదకు వచ్చెను. " లూకా 3:21,22 - "ప్రజలందరును బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడా బాప్తిస్మము పొంది ప్రార్ధన చేయుచుండగా ఆకాశము తెరవబడి పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురము వలే ఆయన మీదకు దిగివచ్చెను."

ప్రార్ధనే ఆయన జీవితం.మార్కు 1:35 "- ఆయన పెందలకడనే లేచి ఇంకను చాలా చీకటి యుండగానే బయలు దేరి అరణ్య ప్రదేశమునకు వెళ్ళి అక్కడ ప్రార్ధన చేయుచుండెను."

ప్రార్ధన ఆయన మొట్టమొదటి పని. ప్రభువైన యేసు తన జీవితంలో అత్యున్నత స్థానమును తన తండ్రికిచ్చెను. మొదటి ప్రాముఖ్యత తండ్రికిచ్చెను. -"ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలు దేరి అరణ్య ప్రదేశముకు వెళ్ళి అక్కడ ప్రార్ధన చేయుచుండెను."- (మార్కు1:35) అనుదినము మొదటిగా తన తండ్రి ముఖ స్వరూపమును చూడకుండా ఇతరుల ముఖము చూడకూడదని నిశ్చయించుకొనెను (ప్రార్ధించెను). ఆయన తన తండ్రిని గురించి ప్రజలతో మాట్లాడకముందు ఆ ప్రజల గురించి దేవునితో మాట్లాడెను.(ప్రార్ధనలో)

12 మంది అపోస్తులులను ఏర్పాటు చేసికోవాలి అనే ఒక బృహత్తరమైన నిర్ణయాన్ని తీసికోవాలంటే ఉదయ కాలంలో తండ్రితో ప్రార్ధనలో గడిపే సమయం సరిపోదని యేసయ్య ఉద్దేశ్యము. అందువలన ఆయన రాత్రంతయు దేవుని సన్నిధిలో ప్రార్ధించెను.

ఆ దినములయందు ఆయన కొండకు వెళ్ళి రాత్రంత ప్రార్ధించెనని పరిశుద్ధ గ్రంథం చెప్పుచున్నది. -"రాత్రంతయు ఎడతెగక దేవుని సన్నిధిలో ప్రార్ధించెను ఉదయమైనప్పుడు ఆయన తన శిష్యులను పిలిచి వారితో పండ్రెండు మందిని ఏర్పరచి వారికి అపోస్తలులు అని పేరు పెట్టెను." (లూకా 6:12,13) బృహత్తర దీర్ఘకాలిక నిర్ణయాలు తీసుకోవడం కొరకు ప్రభువైన యేసు అనుసరించే పద్దతి ఇది.

**(ఇంకావుంది)**

---

### మడక సంగన్నాయుడు దంపతుల

# కృతజ్ఞతాస్తుతి కూటమి

***మార్చి 7, తుమరాడ (బొబ్బిలి) :*** 7-3-2008న తుమరాడలో 37 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన మడక సంగన్నాయుడు కృతజ్ఞతాస్తుతి కూటమి ఏర్పరచారు. పరిసర ప్రాంతీయులందరు పాల్గొని ప్రభువును స్తుతించారు. కార్యక్రమంలో బలిజపేట మండల పాస్టర్ ఫెలోషిప్ మెంబర్లందరు పాల్గొన్నారు. వాక్యపరిచర్యకు సంగన్నాయుడు దంపతులు విశాఖలోనున్న పాస్టర్ జేకబ్‌ను పిలిచారు. అనంతరం ప్రేమవిందు ఏర్పాటుచేసారు. కూటమి ఆద్యంతం ప్రభువుకు మహిమగా జరిగిందని కూడిన కాపర్లు చెప్పుకొన్నారు. ప్రభువుకోసం ఇటువంటి కార్యక్రమాలను చేయు వారినెందరినో లేపాలని ప్రార్ధించాలని సాక్ష్యమిచ్చారు. సంగన్నాయుడు తుమరాడలోనే సీయోను ప్రార్ధనా మందిరానికి కాపరిగా ఉంటూ సేవ జరిగిస్తున్నారు. రాబోవు రోజుల్లో సేవ మరెంతో ఘనంగా జరుగులాగున అందరూ ప్రార్ధించాలని తెలియజేసారు.

*-ప్రత్యేక ప్రతినిధి : వంగపండు శ్రీనివాసరావు*

---

**చందాలు పంపే సమయం ఇప్పుడే.**

**పంపి క్రైస్తవనాడును బలపర్చండి.**



# చాకిరేవు



\- ఎడిటర్

## ✶ సిగ్గుపడక "రాజులయెదుట" "నీ శాసనములను" గూర్చి నేను మాటలాడెదను

# తండ్రి సేవలో ఘనుడు! మరి కుటుంబం?

**అనేక ప్రాంత బైబిలుపండితుల, విశ్వాసుల మాటలకు అక్షర రూపమే ఈ వివరణ**

ప్రియులారా! నేడు క్రైస్తవ సేవకుల కుటుంబాలు ఎన్నో లోకాశలతో జీవిస్తూ, వాటి కొరకే ప్రయాస పడుతూ దేవుని సేవ చేస్తున్నామని చెప్పుకున్నవారుగానే కనపడుతున్నారని తెలుస్తున్నది. ఇది దేవుని మోసం చేయుటేనని కుటుంభాలతో సహా దేవునిని, దేవుని వాక్యాన్ని ప్రేమిస్తూ నేర్చుకుంటూ సేవ చేస్తున్న ఎందరో ఇస్తున్న బహిరంగ సాక్ష్యం. పేరుకు చర్చి దేవునిది. తద్వారా సంపాదించే ఆస్తి వీరిది. వీరి బోధలేమో ఎంతసేపు దేవుని వాక్యము నేర్చుకోవాలని. మరి వీరికుటుంబస్తులకు దేవుని వాక్యమెంత తెలుసు? ఎంత వరకు నేర్చుకొనుటకు ఆసక్తి కలిగి ఉన్నారోయని ప్రశ్నిస్తే జవాబు శూన్యం. వీరిలో అత్యధిక శాతం వారు లోక జ్ఞానం శ్రమకై కోసం పిల్లలను పురిగొల్పుటకు, దనాన్ని అత్యధికంగా కూర్చుకొనుటకు ఎలాంటి ప్రణాళికలు వేస్తే బాగుంటుందని ఆలోచించుటకే తమ సమయాన్ని అధికంగా వెచ్చిస్తారట! వీరిలో కొందరు తెల్లవారు లేచినదగ్గరనుంచి రాత్రి ఇంటికి చేరువరకు దన సంపాధనకై ధనికుల ఇండ్లంట తిరుగుతూ కాలం వెల్లబుచ్చుతున్నారని వినికిడి. అటువంటి బిజి షెడ్యూల్ వల్ల వీరు వాక్యాన్ని మరెక్కువ ఎరుగుట ఎప్పుడు? వారి కుటుంబస్తులకు నేర్పెదెప్పుడు? అని అనేక ప్రాంతాలలో వారి చర్చి విశ్వాసులే చర్చించుకుంటుంటారు. ఇది విన్న వారికి చోద్యంగానే కనబడుతుంది. వీరు, వీరి కుటుంబస్తులు నోరు విప్పితే చాలు లోకాన్ని గూర్చి, లోక సంబంధ అంతస్థులు, ఆస్తులను గూర్చియే మాట్లాడతారు. దేవుని గూర్చి, వాక్యాన్ని గూర్చి మాట్లాడువారు వీరి దృష్టికి వెర్రివారే. అలా ఉంటాయి వీరి తలంపులు! వాక్యాన్ని మాట్టాడువారు, వీరి ఇంటికి వస్తే వీరు ఎంతో అసహనంగా ఫీలవుతారు. వాక్యాభిలాషులు వీరి ఇంటినుండి ఎంత వేగంగా వెళ్తారోయని ఎదురు చూస్తూ వారితో పొడిపొడిగా మాట్లాడుతారు. ఇది చదువుతున్న మీరు అటువంటి కోవలో ఉన్నారేమో! సరిచూసుకోండి. దేవునిలో సరిచేసుకోండి. తండ్రి ఏమి చేయుట చూచునో కుమారులు అదే చేయునన్న లేఖనాన్ని గుర్తుచేసుకోండి. కుటుంబాలని దేవునిలో పెంచండి. వాక్యాన్ని నేర్పించండి. వాక్యమందు ఆసక్తి గలిగి కుటుంబాన్ని పెంచాలని చెప్తున్నారు. వాక్యమైన దేవుడు మనయందుంటే మనకేమి లోటుండదని ఘనంగా కుటుంబానికి చెప్పమంటున్నారు .ఆ వాక్యమే మనలో 'కార్యసిద్ధి' కలుగజేయునని బహుజాగ్రత్తగా వాక్యాన్ని ప్రేమతో కుటుంబానికి అలవర్చమంటున్నారు. వాక్యం మన హృదయంలో నిండితే మన నోరు అదే మాట్లాడుతుందని ముందుమీరు ఎరగాలంటురు. తరువాత కుటుంబానికి తెలిపి నేర్పించాలంటున్నారు. ప్రభువునందు మనకు ఇదే ఆశీర్వామని గుర్తించండి. లోకానికి మన కుటుంబాన్నే ఆదర్శంగా చూపుటకు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం. దానికి సహాయకులు మన ప్రభువైన యేసుక్రీస్తే. ఇది లేఖన సత్యం. సంఘంలో కాపరి బోధిస్తుంటే కాపరి పిల్లలు గ్రౌండులో ఆటలాడుతున్నట్లు కనబడితే ఆ బోధకులకు విలువ ఉండదని గ్రహించండి. సంఘస్తుల పిల్లలు చర్చికి రాలేదని గద్దిస్తున్న కాపర్లు మన పిల్లల సంగతేంటని ఆలోచించాలి. విశాసులు పిల్లలు ఆదివారం ట్యూషన్లకు వెళ్ళితే గద్దించు పాస్టర్లు తమ పిల్లల సంగతి ఆలోచించరా అని ప్రశ్నించు విశ్వాసులకు జవాబు ఏమి చెబుతారు. లోక జ్ఞానం చదువులు తప్పని మా అభిప్రాయం కాదు అదే జీవితం కాదని మాత్రమే మా నమ్మకమని చెప్తున్నారు. దేవుని జ్ఞానమైన వాక్యాన్ని ఎరిగితే లోక జ్ఞానం ఎరుగుట మరీ సుళువని కుటుంబానికి తెలియజేయువారముగా మనముండాలి. ఇందుకు సాదృశ్యముగా బైబిలులో అనేక వాక్యాలని విశ్వాసులకు బోధిస్తుంటారు. అలాగున బోధించుటకే తప్ప ఆచరించుటకు మా కాపరి పనికిరాడని విశ్వాసులు చెప్పుకొనునట్లుండరాదు.

మా కాపరి తెల్లవారితే ధనవంతుల ఇండ్లకు పరుగులు తీస్తారని అనేక చోట్ల చెప్పుకొను విశ్వాసులను బట్టియైనను జాగ్రత్తపడాలి. కొందరు విశ్వాసులైతే మా కాపరి ఆదివారం తప్ప మిగిలిన దినాలలో కనబడుట అసాధ్యమేనని చెప్తుంటారు. ఈ విషయం చాలా బాధాకరం. కాపరి కట్టులేని గొఱ్ఱెలు చెదిరిపోవా? ధనవంతులు ఎన్నాళ్ళు పెంచగలరు? వారికి మనపై కోపము వచ్చినా లేదా మనకే వారి క్రియలందు రోత పుట్టినా సహాయం ఉండదు. అదే సంఘాన్ని అందున్న విశ్వాసులను జాగ్రత్తగా చూస్తూ ప్రేమిస్తూ, ప్రభువునందు పెంచితే కాపరికి లోటేముంటుంది. అటువంటి కాపరి ఎవరి దగ్గరకు సహాయానికి వెళ్ళనక్కరలేదు. ఆ కాపరే అనేకులకు సహాయకారిగా మారునట్లు ప్రభువు చేయ సమర్ధులని గ్రహించాలి.

కాపరి ప్రభువును ఎరుగుటకు వాక్యాన్ని ధ్యానించాలి. కుటుంబానికి నేర్పాలి. పిల్లలను చూడగానే వారి మాటలలో, చేతలలో దైవిక లక్షణాలు కనబడాలి. ఆ విధంగా క్రైస్తవ కుటుంబాలుండాలనే కదా ప్రభువు ఆశిస్తున్నారు. అప్పుడే కదా క్రీస్తు తన వెలుగు మన కుటుంబాల ద్వారా లోకానికి కనపర్చగలరు.క్రీస్తు వెలుగు లోకానికి చూపునట్లు మన కుటుంబాలను ఎన్నుకొన్న దేవుని ప్రణాళిక ఎంతో ఉన్నతమైనదని ఎరుగుదాం. ఆ ఉన్నతత్వాన్ని గుర్తించి మన బ్రతుకులలో నెరవేర్చుటకు ప్రయత్నిద్దాం! ప్రభువే సహాయకుడై నడిపించును గాక!

ఆమెన్.

# తెలుసుకుందాం!

## సైన్స్

- ❖ సెకనులో వందోవంతు కాలాన్ని జిఫీ అంటారు.
- ❖ ఆక్సిజన్, సెలీవనియం, సల్ఫర్, టెలీరియం, పొలోనియం– వీటి మూలకాల్ని చాలోజన్లు అంటారు.
- ❖ కొన్ని నెలలపాటు పూర్తిగా నిద్రపట్టని వ్యాధిని ముర్వన్స్ సిండ్రోమ్ అంటారు.
- ❖ భారత దేశంలో అతిపెద్ద సరస్సు ఒరిస్సా రాష్ట్రంలో ఉంది.
- ❖ మన దేశంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి నిల్వలున్న రాష్ట్రం "జార్ఖండ్ రాష్ట్రం".
- ❖ వోల్టా ఘటంలో ధన ఎలక్ట్రాన్ అని "రాగికడ్డీ"ని అంటారు.
- ❖ అయస్కాంతత్వానికి విధ్యుత్ ప్రవాహానికి మధ్య గల సంబంధాన్ని తెలుపుటకు ప్రయోగం చేసి నిరూపించినది '-1829 సం ఆయర్డ్‌స్టడ్". వస్తువులను "ఘర్షణవలన విధ్యుదీకరణం చేయవచ్చును.
- ❖ ఇనుము తుప్పుపట్టకుండా నికెల్ లేదా క్రోమియం పూతను పూస్తారు.

## రాజ్యాంగం

- ❖ పొలిటిక్స్ ఇన్ ఇండియా గ్రంధకర్త రజనికొఠారి.
- ❖ స్వరాజ్యం నా జన్మహక్కు. దానిని నేను సాధించి తీరుతానని నినదించింది బాల గంగాధర్ తిలక్.
- ❖ పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలిరాష్ట్రం రాజస్థాన్.
- ❖ భారత యూనియన్‌లో 25వ రాష్ట్రంగా అవతరించింది గోవా.
- ❖ భారత కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ పదివీకాలం 6 సంవత్సరాలు. 65 ఏళ్ళు వచ్చే వరకు పదవిని నిర్వహించవచ్చు.
- ❖ పబ్లిక్ అకౌంట్స్ ఛైర్మన్‌ను స్పీకర్ నియమిస్తారు.
- ❖ ఆర్థిక సంఘం తన నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.
- ❖ అనిబిసెంట్ 'న్యూ ఇండియా' అనే పత్రికను ప్రారంభించారు.

## చరిత్ర

- ❖ "హైదరాబాద్" నగర నిర్మాత "నిజాం–ఉల్–ముల్క్".
- ❖ హైదరాబాద్ నవాబుల్లో మెదటిసారిగా నిజాం అను బిరుదును పొందినది నిజాం అలీఖాన్.
- ❖ ఆధునిక తెలుగు వ్యవస్థాపకుడు " వీరేశలింగం".
- ❖ వందేమాతరం గేయ రచయిత "బంకించంద్ర చటర్జీ".
- ❖ మచిలీపట్నంలోని జాతియ కళాశాలను స్థాపించిన వారు "కె. హనుమంతరావు".
- ❖ రాజశేఖర చరిత్ర గ్రంధకర్త "వీరేశలింగం".
- ❖ విజయనగర కాలం నాటి చిత్రకళను "లేపాక్షి" ప్రాంతంలో కనుగొన్నారు.
- ❖ రెడ్డివంశ కాలంలో ముఖ్య ఓడరేవు " మోటుపల్లి"
- ❖ రెడ్డి వంశ రాజులలో గొప్పకవి "పెదకొమటి వేమారెడ్డి".
- ❖ రాయలసీమలో పాలెగాళ్ళ వ్యవస్థను ప్రవేశపెట్టింది "జేమ్స్ మన్రో"

## జి.కె.

- ❖ 30 లక్షలకుపైగా ఇండియన్‌లు అమెరికాలో ఉన్నట్లు అంచనా.
- ❖ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇండియానే.
- ❖ అమెరికా డాక్టర్లలో 38% డాక్టర్లు ఇండియాకు చెందినవారే!
- ❖ క్రీ.పూ.నుండి క్రీ.శ. 2008 వరకు ఏ దేశాన్ని దురాక్రమణ చేయని దేశం ఇండియా.
- ❖ అమెరికా సైంటిస్ట్‌లలో 12%, నాసా సైంటిస్ట్‌లలో 36% ఇండియావారే!
- ❖ మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో 34% ఇండియావారే!
- ❖ అహింసా పద్దతిన స్వాతంత్ర్యమును పొందిన కొన్ని దేశాల్లో ఇండియా ఒకటి.

*సేవకులను మరియు విశ్వాసులను "క్రీస్తులో చంపుతూ" "భౌతిక సంబంధ ఆశలతో" పెంచుతూ "సాతాను తంత్రాలకు" పడిపోతున్న మినిస్ట్రీల కధాకమామీషు* త్వరలో....

**చర్చిల పేరున బిల్డింగులు ఆస్తులు కావా?**

*చదవండి! చదివించండి!! తెలుసుకొని ఆశ్చర్యచకితులుకండి!!!*

సువార్తంటేనే ఎరుగని మినిస్ట్రీలు. సేవకుల సదస్సులంటే బహుప్రియం. బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణ. దేవుని సేవ పేరున జరుగుతున్న మోసాలకు 'పేరడీ' వివరణలతో చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు. మీ కాపీలకై నేడే త్వరపడండి. చందాదారులై ప్రోత్సహించండి. తగురశీదు తప్పని సరిగా పొందండి. సంప్రదించండి : 9346960601

బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణలు.

**"పరలోకపు పేరడీ కధలు"** శీర్షికలో.

విమర్శకుల మనోనేత్రాలు వెలిగించేందుకు మరియు భక్తులైన విశ్వాసుల్ని దేవునిలో బలపరచే "దేవుని జ్ఞానపు లోతులు" సుళువుగా ఎరుగునట్లు, "ప్రభువు వాక్యము" (చర్చిలపేరున బిల్డింగులు కాదు) శీఘ్రముగా వ్యాపించు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి.

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

***ప్రశ్న:*** మీరు క్రైస్తవనాడు పేపరు పెట్టుటలో గల ముఖ్యోద్దేశమేంటి?

***జవాబు:*** *ప్రభువు సేవలో కర పత్రాలు రాసుకొనే నన్ను క్రైస్తవనాడుకు ఎడిటర్‌గా మలిచిన దేవునికి స్తోత్రము. 'సువార్త' అధికారికముగా చేయుటే క్రైస్తవనాడు లక్ష్యం. అందుకు సాదృశ్యమే 'ప్రభువైన యేసుక్రీస్తు'ని అనేక నామములతో వర్ణించుట. క్రైస్తవ పత్రికలలో ఇంతకు ముందెప్పుడు ఈ విధంగా రాలేదని మీరిచ్చేకితాబే నన్ను ప్రభువునందు బలపరుస్తూ నడిపిస్తుంది. మా కొరకు ప్రార్ధించుడి.*

***ప్రశ్న:*** మినిస్ట్రీలు చేయవలసిందేమిటి?

***జవాబు :*** **సువార్త చేయాలి. సువార్తంటే పాస్టర్ల ఫెలోషిప్‌ల్లో బోధించుట, విశ్వాసులకు చర్చిల్లో బోధించుట కారాదు. క్రీస్తు నెరుగని వారికి ఆయన జనన మరణ పునరుత్థానాలను లేఖనానుకూలంగా విడమర్చి చెప్పుట. ఎదుటివారిని విమర్శించకుండా ఆలోచింపజేయుట. కాదంటారా? ఆలోచించండి!**

***ప్రశ్న:*** ప్రేమంటే మీ ఉద్దేశంలో ఏంటి?

***జవాబు :*** **మన పిల్లల్ని ప్రేమించునట్లే మనింట్లో క్రీస్తులో , పనివారిని మన జతపనివారిని ప్రేమించుటని నా అభిప్రాయం!**

***ప్రశ్న :*** ఒక ఫెలోషిప్ లో ఉన్న వారిని వేరొక ఫెలోషిప్ కార్యక్రమాల్లో పాల్గొనరాదని ఆంక్షలు విధించుట ఎంత వరకూ న్యాయం?

***జవాబు :*** **అన్యాయం. ఆలాగున ఎవరైనా ఆంక్షలు విధిస్తే వారెంతమాత్రమును దేవుని మనస్సెరుగని వారని భావించాలి. క్రీస్తులో మనందరం సహోదరులమేకదా. సహోదరుల మధ్య ఐక్యతను కాదను వారెవరో, వద్దను వారెవరో, వారే సంబంధులో మీరెరుగరా? మనందరం ఐక్యత గల్గి క్రీస్తును ప్రకటించవలసిన వారము. ఐక్యత కలిగిఉండుటకు ఇష్టపడువారే దేవుని మనస్సెరిగిన క్రైస్తవులు.**

***ప్రశ్న:*** మీరెన్నాళ్ళ నుండి బైబిలు చదువుచున్నారు? మీ వివరణలు అమోఘం! మేము ఎన్నడు వినని బైబిలు సంగతులు మీరు అలవోకగా వివరిస్తుంటారు. ఇది మీకెలా సాధ్యం?

***జవాబు:*** **కీ.శ.2003 చివర నుండి బైబిలును దైవోద్దేశంతో బైబిలునందన్న లేఖనాలను పరిశోధిస్తున్నాను. ఇది నా కడమట్టుకు సాగాల్సిందే. నేనెరిగింది అనేకులవేలు కొరకుతెలియజేయాల్సిందే. అందుకు నాకు దేవుడే సహాయకుడు. మనమిచ్చు వివరణ ఏదైనా దాని వల్ల తండ్రియైన దేవునిని, మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆధిక్యతను ఏమాత్రం తగ్గించేదిగా ఉండకూడదు. అలా వివరించాలంటే బైబిల్లో అనేక చోట్లన్న లేఖనాలను ఏరి కూర్చి చదివి గ్రహించాలి. అందుకు పరిశుద్ధాత్ముని తోడ్పాటు ఎంతో అవుసరం. వివరణల్లో మీరు ఆశ్చర్యకర సంగతులు చూచుట కేవలం ప్రభువు నాకిచ్చిన కృప మరియు మీ ఆదరాభిమానాలు, ప్రార్ధనలు, ఏమంటారు! అవునంటారా!!**

***ప్రశ్న :*** బైబిలును ఒకో వర్గంవారు ఒక్కోలా బోధిస్తూ తమదే కరెక్టని అంటుంటారు. మాకెంతో గలిబిలిగా ఒక్కోసారి అన్పిస్తుంది. వాటిపై మీరు వివరణలుఇవ్వచ్చుగా? ఆ వివరణలు అనేకుల కళ్ళు తెరిపిస్తాయని ఆశిస్తున్నాం.


***జవాబు :*** **ఇప్పటికే అనేక ఆత్మీయ మర్మాలతో కూడిన వివరణలు ఇచ్చాను. ఎందరో తమ హర్షాతిరేకాలను వ్యక్తపర్చారు. ముందుముందు రోజుల్లో మీరన్నట్లు వర్గ సిద్ధాంతాలపై సంచలనాత్మక వివరణలు క్రైస్తవనాడులో వస్తాయి, ప్రార్ధించండి! చదివి అనేకుల కళ్ళు తెరిపించండి! లేఖనాలను బట్టి సరిచేయండి!! వారు మార్తారో లేదో మనకనవుసరం. అది ప్రభువు చూసుకుంటారు. వారు తీర్పులోకి రావాలంటే మనం ప్రకటించుట తప్పని సరి. ప్రతి సిద్ధాంతాన్ని తూర్పార పట్టే విధంగా బైబిలు తేఖనాలను బట్టి ఇచ్చే వివరణలకై ఆసక్తితో ఎదురుచూడండి.**

**ప్రశ్న:** కొందరిని మతశాఖవారు అని మరికొందరు పిలుస్తున్నారు. అలా పిలవచ్చా?

***జవాబు :*** **క్రైస్తవులైన వారినెవరిని అలా పిలువరాదు.క్రీస్తువారు అనిలోకానికి తెలియజేయు పదమే 'క్రైస్తవులు'. ఇందులో సందేహం ఎందుకు? క్రైస్తవులంటే క్రీస్తుని అనుసరించే వారని అర్ధం. ఇందులో మతశాఖ అనుట పొరబాటు. సంపూర్తి వివరాలు లేఖనాలను బట్టి త్వరలో క్రైస్తవనాడు వివరిస్తుంది. అవి చదివి మతశాఖన్నవారిని నిలబెట్టి ప్రశ్నించి సరిచేయండి.**

# "క్రీస్తుసేవారత్న"

# 'బి.జోషఫ్ రవీంద్ర'



సన్మానిస్తున్న బ్రదర్ ఎం.ఎ.పాల్ (పాస్టర్) తదితరులు

బ్రదర్ ఎం.ఎ.పాల్ (పాస్టర్)

**మార్చి 15, విశాఖపట్నం :** క్రిస్టియన్ సర్వీసెస్ రికగ్నైజేషన్ కౌన్సిల్ వారు 2007లో క్రీస్తు సేవారత్న అవార్డు ప్రవేశపెట్టారు. విశ్వాసంతో సేవ బహుఘనంగా జరిగించువారికి ఇచ్చుటకు ఈ అవార్డు నిర్ణయించారు. మొదటి సారిగా ఈ అవార్డును విశాఖలో బీచ్ రోడ్‌లో నున్న గుడ్లవానిపాలెంలో సేవ జరిగిస్తున్న కాపరి బి.జోసఫ్ రవీంద్ర కు ఇచ్చి సత్కరించారు. వార్త ఆలస్యంగా అందినా క్రీస్తులో ప్రయాసపడే వారిని గూర్చి ఎప్పుడు తెలిపినా పర్వాలేదని అనేకుల ఆభిప్రాయాన్ని గౌరవిస్తూ ఇప్పుడీవార్త అందిస్తున్నాం. విశాఖలో నేడు ప్రముఖ క్రైస్తవనాయకులుగా పరిగణింప బడుతున్న వారెందరో బి.జోసప్ రవీంద్ర వద్ద బాప్తిస్మం తీసుకున్న వారే. ఆయన ద్వారా నడిపింపబడి ప్రభుసేవలో బలంగా వాడబడు తున్నవారేనని ఎందరో సాక్ష్య మిస్తుంటారు. వయసు రీత్యా ఆయన కొంత అస్వస్థులుగా కన్పడుతున్ననూ తన యెద్దకు వచ్చు వారి యెడల ఆయన మరియు ఆయన కుటుంబ స్తులు చూపు ప్రేమ ఎనలేనిది, మరువరానిది. క్రీస్తుసేవా భారం ఆయన మాటలో ప్రవర్తనలో ప్రస్ఫుటంగా కన్పడుతుందని ఆయన్నెరిగిన వారేకాక ఆ పరిసర ప్రాంతీయులు కూడా సాక్ష్యమిచ్చుట నేటి సేవకులెందరో ఆలోచించ దగినదే. ప్రభువు ఇంకా ఆయన్ను వాడుకొంటున్న విధానం ఎందరికో ఆచరిణీయం కావాలి. మరెందరో ఘనుల్ని క్రీస్తుకొరకు ఆయన తయారుచేయునట్లును, మరెందరో విశ్వాసుల్ని ఆయన క్రీస్తు కొరకు నడుపునట్లును ప్రార్ధించవలసిన అవుసరత అందరికి ఉందని చెప్తున్నారు. అటువంటి దైవసేవకుల్ని ఎందరికో పరిచయం చేయు ధన్యతనిచ్చిన ప్రభువుకు కృతజ్ఞత లు! మీకు తెలిసిన వారిలో ఇటు వంటి సాక్ష్యం కలిగిన వారుంటే మాకు తెలియజేయండి. మేము ప్రచురిస్తాము. వారిని గూర్చి తెలుసుకొని మరెందరో పురిగొల్ప బడాతారని ఆశిస్తున్నాం.

FREE BIBLE BOOKS

WRITE / SMS TODAY

S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065

క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ బస్టాప్ ఎదురుగా శ్రీ కృష్ణ స్టీల్స్ వెనుక పాత గాజువాక-26 (ఎన్.హెచ్.-5 ఆనుకొని)

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9391420169,9396235152

**చందాలు పంపి క్రైస్తవనాడును ప్రోత్సహిస్తున్న వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవునికే మహిమ కలుగు గాక!**

# నూతన సంవత్సరంలో నమ్మకత్వంలో నూతనత్వం

**పాస్టర్ మాదం భాస్కర్**

*(గతసంచిక తరువాయి..)*

**5.లక్ష్యమందు(నిరీక్షణ) నమ్మకత్వం:**

లోకంలో ప్రతి ఒక్కరి కి ఏదో ఒక లక్ష్యము ఉంటుంది. ప్రతి వ్యవస్థకు ఒక లక్ష్యము అనేది ఉంటుంది. **ఉదా:-** ఒక విద్యార్ధి ఎంతో కష్టపడి చదువుతున్నాడు. ఆ విద్యార్ధి లక్ష్యము ఏమైయుంటుంది? ఒక డాక్టరుగానో ఇంజనీరుగానో, ఒక లాయరుగానో, ఒక మంచి సైంటిస్టు గానో, లేక ఒక మంచి ఆఫీసరుగానో ఉద్యోగము పొంది జీవితములో స్థిరపడాలని ఉంటుంది. ఇది భౌతికమైన లక్ష్యము మీరి అశాశ్వతమైన భౌతిక జీవితము లోనేఇంత లక్ష్యమువున్నప్పుడు, శాశ్వతమైన ఆత్మీయ జీవితంలోను ఒక అధ్యాత్మికమైన లక్ష్యము అంటూ ఒకటుండదావురి? తప్పకుండా ఉటుంది. ఏమిటది? మానవ జీవితం లో శరీరకంగా మరణించినా ఆత్మీయంగా మోక్షం పొందాలనేది ప్రతి మానవుని లక్ష్యం. దాని కొరకు అనేకులు అనేక రకాలుగా తమ భక్తిని చాటుకొంటున్నారు. వీరి భక్తిని మేచ్చుకోవలసిందే కాని మీరి భక్తికి, వీరి లక్ష్యానికి సరిపడే ఆధారాలు ఉన్నవో లేవో దేవునికెరుక. అయితే ఒక వాస్తవం గమనించాలి. పశువులు మనుషులుగా కాలేవు. మనుషులు పశువులు కారు. ఇది ఎంత సత్యమో మనుషులు కూడా స్వాములు కాలేరు. అన్నది కూడా అంతే సత్యం. ఎందు కంటే మనుషులు మనుషులు గానే వున్నారు. పశువులు పశువులు గానే ఉన్నాయి. దేవుడు దేవునిగానే ఉన్నాడు. ఆయనే యేసుక్రీస్తు. అందుకే ప్రతి మానవుడు యేసు ప్రభువే నిజమైన దేవుడని సంపూర్ణంగా నమ్మి, వారి లక్ష్యమైయున్న నిత్యజీవము ఆ పరలోకములో (స్వర్గము) పొందాలని నిరీక్షిస్తుంచాలి. ఆ దేవ లోకములో నిత్య జీవము పొందాలంటే, లోకములో మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరు క్రీస్తునందు విశ్వాసముంచడమే ఏకైక మార్గము. ఇదే మన లక్ష్యము. ఇదే దేవుని చిత్తము. విశ్వాసములో నిరీక్షంచు ఆ లక్ష్యం సాధించాలంటే యేసుక్రీస్తు నందు పరిశుద్ధమైన జీవితము అంతము వరకు కలిగి ఉండాలి. ప్రియచదువరీ! ప్రభువు నందు నమ్మకం కలిగి నీ నమ్మకత్వం ద్వారా నిత్య జీవం కలిగిన ఆ గొప్ప లక్ష్యం చేరుకొమ్మని యేసుక్రీస్తు నామమున నా విజ్ఞాపన.

**6.ధనము లేక డబ్బు విషయంలో నమ్మకత్వం : -**

ధనాన్ని లేక డబ్బును దేవుడే మనకు ఇచ్చాడు. ఇస్తున్నారు. కాబట్టి ధనము కలిగి యుండుట పాపముకాదు. అయితే దేవునికంటే ధనమును ప్రేమించి, దాని కోసరమే బ్రతుకడం, దాని సంపాదించడమే ధ్యేయం అనుకోవడం పాపం. ఇందులో రెండు వాక్యాలు గమనిస్తాం. 1."యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమునిచ్చును." 2. "ధనవంతుడగుటకు అపేక్షించు వారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును హానికరములైనైన అనేక దురాశలలోను పడుదురు. ధనాపేక్ష సమస్తకీడులకు మూలము" పై రెండు వాక్యాలు విరుద్ధంగా కన పడ్తాయి ఎందుకు? ఒకటి దేవుని చిత్తానుసారమైన ఆశీర్వారం సూచిస్తుంది. అది దేవుడే మానవాళికిచ్చే ఐశ్వర్యము. రెండవది మానవుడు తన స్వంత అపేక్షతో, స్వార్ధంతో ధనాపేక్ష వలన నాశనం తెచ్చుకుంటాడని సూచిస్తుంది. ఇది మానవుని స్వయాపరాధమే. లూకా 18:18-25 లో ధనవంతుడు మరియు అధికారము గలవాడు దేవుడిచ్చిన తన ధనాన్ని చూసి మురిసిపోయాడు. అయితే ప్రభువు ఆ ధనాన్ని అమ్మి బీదలకిమ్ము. నీవు నన్ను వెంబడింపుము అన్నప్పుడు-ఆ ధన వంతుడు మిక్కిలివ్యసనపడి వెనుదిరిగాడు. కారణం దేవుడిచ్చిన ధనము విషయంలో నమ్మకత్వం కోల్పోయాడు. ఆధనాన్ని మాత్రమే ప్రేమిస్తునాడు గాని ధనాన్ని, ప్రాణాన్ని, అధికారాన్ని ఇచ్చిన ఆ దేవున్ని దూరము చేసుకున్నాడు. ఇప్పుడూ ఇలాంటి వారెందరో వున్నారు. గనుక ప్రియ సహోదరీ, సహోదరుడా! దేవుడు నీకు ఎంత ఇచ్చాడో, అంతలో నమకత్వం గలిగి జీవిస్తే ఇంకా బహుగా దీవించబడతావు.

**దేవుడు నిన్ను దీవించును గాక.**

(సమాప్తం)

✶ దుష్టులు పొగరెక్కి యెహోవా విచారణ చేయడనుకొందురు



# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-28

- ఎడిటర్

✶ నీ (దేవుని) కొరకు కనిపెట్టువారిలో ఎవడును సిగ్గునొందడు. హేతువు లేకుండనే ద్రోహము చేయువారు సిగ్గునొందుదురు

## దైవాత్మ X దుష్టాత్మ

**దైవాత్మ మనల్ని కట్టుబాటుల్లో వాక్యం ద్వారా కడవరకు పెంచుతుంది**

**దుష్టాత్మ మనల్ని మంచి గానే పెంచుతున్నట్టు కన్పింపజేస్తూ కడకు త్రుంచుతుంది.**

ప్రియులారా! దైవాత్మకు దుష్టాత్మకు మధ్య తేడా మొదట్లో స్వల్పంగానే కనబడుతుంది. చివరకు వెళుతున్న కొలదీ మనలని దేవునికి ఇష్టలేని చోటుకి చేరుస్తుంది. మనలని నరక ప్రాప్తులనుగా చేస్తుంది. అందువలన లేఖనాలలో గల సూక్ష్మమైన తేడాలను జాగ్రత్తగా పరిశీలన చేసుకుంటూ మన బ్రతుకులను దేవునిలో కొనసాగించాలి. లేఖనాలను సరిగా విభజించే జ్ఞానం లేక నేటికిని అనేకులు సాతాను తంత్రాలకు పడిపోతూ లేఖన వ్యతిరేకకార్యాలు చేస్తుంటారు. వ్యతిరేక కార్యాలు చేయుటయే కాక అవన్నియూ దేవుని కార్యాలేనని అమాయకంగా చెప్తుంటారు. ఇంతకు దైవాత్మ కలిగిన వారికి దుష్టాత్మ ప్రేరణ కలిగిన వారికి మధ్యనున్న తేడాఏమిటి? వారి క్రియలలో స్పష్టంగా కనబడతాయా? ఎలా తెలుసుకోవడం? మొదలగు వాటిని లేఖనాల ప్రకారం గ్రహిస్తూ సాగడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. అందువలన మేమిచ్చు వివరణలో ఎవరికైనా బాధకలిగితే వారు లేఖనాల ప్రకారము గ్రహిస్తూ సరిచేసుకోవలసిందే సుమా! ఒక వేళ విభేదిస్తే లేఖనాల ప్రకారమే మాకు వివరణఇస్తూ వ్రాయాల్సి ఉంటుంది. అదియును మేము ఇదే చోట వీలును బట్టి ప్రచురిస్తామని తెలియజేస్తున్నాము. ఎందుకంటే ఆ వివరణ మరియు తర్వాత సంచిలలో మేమిచ్చు వివరణ చదివిన వారు లేఖనాలను సంపూర్ణంగా గ్రహిస్తూ మేలు పొందాలని మేము ఆసక్తి కలిగియున్నాము. క్రైస్తవనాడులో నేను ఏమి వ్రాసినను అవన్నియు లేఖనానుకూలంగానే ఉంటాయని మీరందరూ చెప్తుంటే మా సంతోషం పరిపూర్ణం అవుతుంది. నాకు నా కుటుంబానికి ఇట్టి ధన్యతనిచ్చిన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞత స్తుతులు చెల్లించుకుంటున్నాము. ఇక కొన్ని లేఖనాల వివరణలోకి వెళదాం....

విరవణలోనికి వెళ్ళే ముందు మీకోక విన్నపం....

వివరణ ఏ ఒక్కరని నిర్దేశించినది కాదని ముందుగా మీకు తెలియజేస్తున్నాము. వివరణలో అనేకులు చేస్తున్నది లేఖన విరుద్ధంగా మీకు కనిపించవచ్చు. అయితే మా వివరణ లేఖనాలను ఘనపరచునదేనని మరో మారు తెలియజేస్తున్నాము. లేఖనాన్ని బట్టి అర్థాన్ని గ్రహించుటకు ఎంతో శ్రమించాలి. లేఖనాలలో ఉన్నది దేవుని జ్ఞానం మరి! అందుకే గ్రహించుట బహు కష్టతరము మరియు క్లిష్టతరము. లేఖనాల్లో దేవుని మనస్సుంది. ఆ మనస్సెరిగి మన బ్రతుకులను మరచుకొనుటకు ఇష్టపడుట మేలు. ఆలాగున ఇష్ట పడువారికి దేవునరి తన ఉద్దేశ్యాలను లేఖనాలను బట్టియే తెలియజేయును. దేవుని మనస్సెరిగి సేవచేయునవే దైవ చిత్తాను సారముగా పరిచర్య చేయు మినిస్ట్రీలు.

ఏ మినిస్ట్రీ దైవ చిత్తానుసారముగా పనిచేస్తున్నదో లేక ఏ మినిస్ట్రీ చేయట్లేదో ఇది చదివి మీకై మీరు నిర్ణయించవచ్చు! దైవ చిత్తానుసారముగాని మినిస్ట్రీ లోకాన ఎంత పెద్దదైనా అది లేఖనాలకు వ్యతిరేకమైనదని గ్రహించాలి. అటువంటి మినిస్ట్రీల పరిచర్యలను లేఖనానుకూలంగా మార్చుటకు మన వంతు ప్రయత్నం మనం చేయాలి. తద్వారా అందరూ ఏక మనస్సుతో (దేవుని మనస్సుతో) ప్రభువు పరిచర్య జరిగించుటకు అవకాశం ఉంటుంది! అవునో కాదో మీరే ఆలోచించండి. మనమెలాతప్పి పోతామో తెలుపుతూ తప్పి పోకుండా జాగ్రత్తపడుటకై దేవుడు బైబిల్లో అనేక లేఖనాలను వ్రాయించి ఉంచారు. చదివి గ్రహించుకొని మార్పు చెంది తప్పి పోకుండా 'తన చిత్త ప్రకారము' సేవ జరిగించాలని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. **(ఇంకావుంది)**

✶ ఈ జీవితకాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము ✶ నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?

# సందేహం - సమాధానం

## ప్రశ్న : రాజకీయ ప్రముఖులైన క్రైస్తవులు క్రైస్తవేతర కార్యక్రమాల్లో పాల్గొనుట సమంజసమా?

***వివరణ*** : ప్రభువునందు ప్రియులకు ! పై ప్రశ్నకు సమాధానాన్ని జీర్ణించుకొనుట బైబిలుపై పట్టులేని క్రైస్తవులకు ఒకింత కష్టతరమే! ఎందుకంటే అటువంటి వారెప్పుడు బైబిలును చదివి గ్రహించని వారు గానే కనబడ్తారు! వీరెంతసేపూ వారి బోధకులు చెప్పిందే గొప్ప విషయమనే అభిప్రాయంలోనే ఉంటారు. వారి బోధకులు గొప్పవారే కావచ్చు గాక వారికంటే గొప్పవారు దేవుడని గ్రహించాలి. దేవుని కుమారులైన యేసుక్రీస్తు అనగా వాక్యము. ఆ వాక్యమే మన చేతుల్లో బైబిలు రూపాన ఉందని ఎరుగుట మరెంతో ప్రాముఖ్యం. ఎవరేం బోధించినా, ఏంచెప్పినా వాటన్నిటికంటే ఉన్నతమైనది బైబిలని గ్రహించాలి. బైబిలునందు తండ్రియైన దేవుని ఆలోచనాభీష్టాలు ఉన్నవి. అందునుబట్టి తండ్రియైన దేవుని మనస్సెరుగుటకు మనకున్న ఒకే ఒక అవకాశం బైబిలునందున్న లేఖనాలేనని గ్రహించాలి. మునుపటి దినాల్లో ఎలా ఉన్నామో అని కాకుండా నేటి నుండి ఎలా ఉండాలో తెలుసుకొనుటకైనా బైబిలును పరిశోధించాలి. ఎవరేం చెప్పినా అవి అలాగున్నవో లేవోనని లేఖనాలను పరిశోధించి తెలుసు కోవాలి. ఉంటే అనుసరించాలి. లేకుంటే విభేదించి అటువంటి తప్పుడు బోధకుల్ని సరిచేస్తూ ప్రభువునందు బలపర్చాలి. తద్వారా అనేకులకు సత్యవాక్యము చేరునట్లు కృషి చేసిన వారమవు తాం. పై ప్రశ్నకు జవాబిచ్చుటకు ముందు ఇదంతా చెప్పుట ప్రభువునందు మీకు మరెక్కువ అవగాహన కల్పించుటకేనని గ్రహించగలరు. ఇక వివరణలోకి వెళ్దాం, లేఖనాలను పరిశోధిస్తూ ముందుకు సాగుదాం.. తెలుసు కుంటూ అనేకులకు తెలియజేద్దాం! మనది ప్రజాస్వామ్యదేశం. వాక్ స్వాతంత్ర్యమున్న దేశం. మత సామరస్యం గల దేశం. ఎవరి మతాన్ని వారు ప్రకటించుకోవచ్చు. మన దేశ ప్రజలు ఈ విషయంలో కొన్ని దేశాల వారి కంటే ధన్యులే. మనకున్న అనేక సామాజిక, మత పరమైన కట్టుబాట్లను ఒక్కోపర్యాయం గౌరవించాల్సిన అవుసరం అందరికీ ఉంటుంది, వస్తుంది. కాబట్టి క్రైస్తవులైన రాజకీయ ప్రముఖులు కొన్ని సందర్భాల్లో అటువంటి కట్టుబాట్లను గౌరవిం చాల్సి వస్తుంది. గౌరవించి నంత మాత్రాన ఆయా కార్యక్రమాల్ని ఆచరిస్తున్నట్లు భావించుట ఎంత వరకూ న్యాయం? ఆలోచిం చాలి! ఒకవేళ ఆయాసమయాల్లో ఆయా ప్రముఖులు ఇది మాకు కూడదు, మేము చెయ్యము అన్నారనుకోండి, అదంతా మీడియా ద్వారాను, ప్రత్యక్షంగాను గమనిస్తున్న ఇతర మతస్తులు నొచ్చుకొను అవకాశమెక్కువ. తద్వారా అనేక రకాలుగా చర్చిచ్చించుకొనుటకు అవకాశ మిచ్చినట్లే. దానివల్ల క్రైస్తవానికి మేలు కంటే కీడే ఎక్కువ జరుగుటకు అవకాశముంది. దేవుడు భవిష్యత్తు ఎరిగిన వాడే కదా. రాబోవు రోజులెలా ఉంటాయో మానవ జీవన విధానాలా మార్తాయో ఎరుగని వాడు కాడు దేవుడు.కాబట్టే తన గ్రంధమని మనం నమ్ముతున్న బైబిల్లో మన మేలు కొరకు కొన్ని లేఖనాలు వ్రాయించి ఉంచారు. ఆయా లేఖనాలు మానవ జీవన విధివిధానాల్ని ఎన్నాళ్ళయినా ఎంతటి మార్పులు చెందినా శాసించు వాటిగానే ఉంటాయి! ఉన్నాయి!! ఏ రాజకీయ నాయకులకైనా అధికారం అనుగ్రహించువాడు దేవుడేనని లేఖనం చెప్తుంది.

✶ **సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యము పైన అధికారియైయున్నా డనియు, తానెవనికి దాని ననుగ్రహింపనిచ్ఛయించునో వారికి అను గ్రహించుననియు....**

పై లేఖనం దేవుడే మానవ రాజ్యాలకు అధికారని చెప్తుంది. క్రైస్తవులందరు ఈ లేఖనాన్ని నమ్మాల్సిందే. అందు వల్ల అధికారిమైన దేవుడు ఎవరెవర్ని ఎన్నిక చేస్తాడో వారే మనకు నాయకులౌతారు. ఆయా నాయకులే చట్టాల్ని తయారు చేసి వాటిని మన మేలుకోసం అమలు పరుస్తుంటారు. అందువల్ల మనం ఆయా చట్టాల్ని గౌరవించాల్సిందే. దేశంలో భిన్న సంస్కృతులు ఆచారాలు చూస్తుంటాం. మనం జ్ఞానయుక్తంగా మసలుతూ సువార్త చేయాలని బైబిలంటుంది. అదేవిధంగా నాయకులు కూడా మనందరం ప్రశాంతంగా ఉండాలంటే జ్ఞానయుక్తంగా అందరికి ఆమోదయోగ్యంగా పాలనచెయ్యాలి. అలా పాలించునపుడు చేయు క్రియలను వారిష్టపూర్వకంగా చేస్తున్నా రని భావించుట లేఖనావగాహనా లేమిని కనబర్చుతుందని బైబిలు పండితులు చెప్తుంటారు. వారి చేతలు చూసే ఆధ్యాత్మిక నిర్ణయాలు చేయుట తగదు సుమా! వారి మనస్సు ల్లో ఏముందో ఎవరు గ్రహించగలరు? వారుచేస్తున్న క్రియలు పరిపాలనా సౌలభ్యంలో ఒక భాగమేనని గుర్తించాలి. పరిపాలకులు అందర్ని గౌరవించాలి, గుర్తించాలి. అందులో భాగం గానే వివిధ మతాలకు చెందిన కార్యక్రమాల్లో పాల్గొంటుం టారు.ఇది అన్ని మతాలకు చెందిన రాజకీయ నాయ కులు పాటిస్తున్నారు. పాటించాలి కూడా. హిందూనాయకులు క్రైస్తవ ప్రోగ్రాంలలో పాల్గొంటే వారు క్రీస్తును పూజించినట్లా? నమ్మినట్లా? ముస్లిం నాయకులు హిందూ పండుగలలో పాల్గొంటే వారు హిందువుల దేవతల్ని ఇకపై ఆరాధిస్తామని అంగీకరించినట్లు కాదని గ్రహించాలి. ఎదుట వారి మనోభావాల్ని గౌరవించి నట్లని భావించాలి. అవన్నియు ప్రజాక్షేమం కోసం. పరిపాలనలో పారదర్శకతను కనబర్చుటకోసమే గాని వారి ఆచార వ్యవహారాలను నేర్చుకొని పాటిస్తున్నట్లు బావించరాదు. ఇక్కడింకొక విషయం మీదృష్టికి తెవాలనుకుంటున్నాను. క్రైస్తవ వివాహాల్లో జరిగే తంతు చూస్తే నాకాశ్చర్యం కలుగుతుంది. మీరును చూసే ఉంటారు. వివాహాల్లో జరిపేవన్ని హిందూ ఆచార ప్రకారమే జరుపుతారన్నది బహిరంగ రహాస్యమే. అక్షింతలు బదులు పువ్వులు వాడ్తారు. మూడుముళ్ళు ఏమాత్రం తేడా లేకుండా వేయిస్తుంటారు. ఇంకా ఎన్నో ఆచారాలు పాటిస్తుంటారు. ఇది నేను ప్రత్యేకించి చెప్పేదేమిటి? క్రైస్తవ లోకమెరిగిందే. ఆంధ్రా అంతటా జరుగుతున్నదే. కాదంటారా? లేక మీరు చూడలే దంటారా? ఇప్పటికీ చూడని వారుంటే వారు ముందుముందు రోజుల్లో చూస్తారు లెండి! ఇన్ని రకాల ఆచారాలు ఏ మాత్రం తేడా లేకుండా పాటించువారే రాజకీయ నాయకులైన క్రైస్తవుల్ని విమర్శించవచ్చునా? రాజకీయనాయకులైన క్రైస్తవులు చేస్తున్నది లేఖనానుకూలం. మరి వివాహాల్లో వీరు చేస్తున్నది లేఖనాను కూలమని చెప్పగలరా? చెప్పలేరు! చెప్పేవారుంటే వారి వివరణ మాకు వ్రాస్తే ప్రచురిస్తాం. లేఖనాల ద్వారా పరీక్షించి అవెంతపాటి నిజమో సరి చూస్తాం. దేవుడు మనకిచ్చిన బైబిలును గౌరవించాలి. లేఖనాలను సంపూర్తిగా ఎరిగి దేవుని మనసు తెలుసుకోవాలి. ఏదో ఒక లైను చదివి అదే నిజమనుకొని బోధిస్తే బోల్తాపడతారు. బైబిల్లో మరో లేఖనం చూద్దాం...

✶ **జనముల ఆచాలములనభ్యసింపకుడి....**

పై లేఖనం ఆలోచిస్తూ గ్రహిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆచారములను అభ్యసింపవద్దు అంటున్నాడు దేవుడు. అభ్యసించడమంటే నేర్చుకోవడం. మరి నాయకులు ఇతరుల పూజల్లో పాల్గొన్నప్పుడు వారు చేయమన్నట్లు చేస్తూ అనుకరిస్తుంటారు.. అంతే గాని వాటి విధుల్ని నేర్చుకోరని ఎరుగుట ప్రాముఖ్యం. నేర్చుకోవాంటే ఒక దినం సరిపోదు. కాబట్టి ప్రజల్లో గలిబిలి రాకుండుటకై ఆయా సమయాల్లో విజ్ఞత కలిగి వ్యవహరిస్తున్నట్లు మనం గ్రహించు కోవాలే గాని వారిని తప్పు పట్టరాదు సుమా! దైవ గ్రంధాన్ని పరిశోధిస్తుంటే ఇంకను అనేక విషయాలు తేట తెల్లమవుతుంటాయి. అవి చదివి మనము వివేకులము కావాలని దేవుని చిత్తమైయున్నది. దేవుని వెదకా లంటే మనకు వివేకముండాలని వాక్యం నిర్ధారిస్తుంది. వివేకం రావాలంటే అనుదినం వాక్యాన్ని చదివి గ్రహిస్తుండాలి. అనుక్షణం నెమరు వేస్తూండగలగాలి. అర్థం చేసు కుంటుండాలి తెలియనివి విజ్ఞులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగాలి. ఆలాగున సాగు వారే దైవచిత్తానుసారులై లోకంలో దైవజనులుగా గుర్తింపబడి కీర్తి పొందుదురు. ఆ కీర్తిని 'కడవరకు' కాపాడుకొందురని భక్తిపరులైన క్రైస్తవ పండితులు చెబుతుంటారు. దేవుని యందలి భయభక్తులతో అట్టివారే ఎల్లకాలం జీవించు దురు.

✶ **దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును ఎదురించువాడు దేవుని నియమమును ఎదురించు చున్నాడు.**

పైలేఖనం ఆచరిస్తే మనల్ని మన జీవితాన్ని ఆద్యంతం చక్కగా నడుపుతుంది . అందువల్ల దేవుని నియమాన్ని ఎదురించునట్లుండ రాదని గ్రహిస్తూ జీవిద్దాం. మనుష్యులు ఒకలా ఆలోచిస్తే దేవుని ఆలోచనలు మరోలా ఉంటాయి. మనుష్యులు ఒకటిచూస్తే దేవుడు మరొకటి చూస్తాడు. మనం చూసేది దైవ చిత్తాను సారమా? కాదా?అని సరిచూసుకోవాలి

✶ **మనుష్యులు 'పైరూపమును' లక్ష్యపెట్టుదురు గాని యెహోవా 'హృదయమును' లక్ష్యపెట్టును.**

ప్రియులారా! ఇంతవరకూ మీరు ఆసాంతం చదివారని నమ్ముతున్నాం. క్రైస్తవులైన రాజకీయ నాయకులు చేసిన దాన్ని బట్టి దేవుని యెడల వారేదో తప్పు చేస్తున్నారని భావించరాదు. వారేమి చేసినను పరిపాలనా విధులకు లోబడే చేస్తారు. అది దేవుని చిత్తాన్ని వారు నెరవేర్చుటేనని మనం గ్రహించాలి.

✶ **దేవుడు నరుని " వేషము" చూడడు.**

✶ **దుష్టుల భుజమును విరుగగొట్టుము**

RNI APTEL/2006/17980

## ✶ నేను వెలుగును సృజించువాడను





# దైవసేవకులతో విందు కె.ఎ.పాల్ అంతరంగ ఆవిష్కరణ!?



*మార్చి 8, విశాఖ:* కె.ఎ.పాల్ ముఖ్యఅతిధిగా మరియు ప్రసంగీకునిగా బ్రదర్ రాజ్‌కిరణ్ ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ జరిగింది. విశాఖ పరిసర ప్రాంతాలందున్న సేవకులులెందరో పాల్గొని కె.ఎ.పాల్ తన అంతరంగంలోనున్న అభిప్రాయాలను వెల్లడించగా విన్నారు. నాటిసభలో కె.ఎ.పాల్ ను గూర్చి రెడ్డి యేసు పాదం చక్కగా వివరించారు. కె.ఎ.పాల్ తన ప్రసంగంలో....

ప్రపంచవ్యాప్తంగా సుమారు 430కోట్ల మందికి ఇంకా సువార్త అందలేదని ఆవేదనగా చెప్పారు. 22 అరబ్బుదేశాల్లో క్రీస్తును ప్రకటించు భాగ్యం కలిగినందుకు తానెంతో ఆనందిస్తున్నానని తెలిపారు. ఆ విధంగానే 2005లో స్టేట్ గెస్ట్‌గా పాకిస్తాన్ ప్రెసిడెంట్ ముషారఫ్‌తో మాట్లాడి ప్రార్థన చేసానన్నారు. నేనెంతో సేవ చేసానని వాటిని గూర్చి ఏనాడూ " ప్రెస్"కి తెలపలేదన్నారు. అందువల్ల తానెంత నష్టపోయిందీ గ్రహించానన్నారు. నేను తెలియజేయక పోవుటవల్ల వాటి ద్వారా అనేకులు లబ్ధిపొందారన్నారు. అందువల్లే నేనీనాడు మీ ముందుకు వస్తూ సమస్తవిషయాలు తెలియజేస్తున్నానని చెప్పారు. నేనేంచేస్తున్నానో మీ అందరికీ తెలియాలన్నారు.అనేక రకాల వివాదాలకు తెరదించాలన్నదే తన అభిప్రాయమని చెప్పారు. అందువల్లే ఆంధ్రా అంతటా విస్తృతంగా పర్యటిస్తూ మీ అందరినీ కలుసుకొంటున్నానని చెప్పారు. నేడు ఎన్నో విధాల అవినీతి రాజ్యమేలుతుందన్నారు. అవినీతిలేనివారమని ఎవరైనా అనగలగాలంటే వారి "హృదయం" మారాలన్నారు. హృదయం మారాలంటే 'క్రీస్తువాక్యం' వల్లే సాధ్యమన్నారు. తప్పులు చేసిన వారంటే నాకు ఒళ్ళుమంటని చెప్తూ అందులోను పెద్దలు తప్పులు చేస్తే అసలే క్షమించలేనన్నారు. ఒకనాడు అమెరికాలో 10 మంది దైవజనుల్ని జార్జిబుష్ గౌరవించలేదన్నారు. అది ప్రశ్నించినందుకు ఆనాటి నుండి వారి కోపం నాపై రగుల్కొందని చెప్పారు. కొందరు నాయకుల్ని వారు శాసిస్తూ తనకు రావాల్సిన మొత్తాలు రాకుండా అడ్డుకున్నారని వేదనతో చెప్పారు. ఫండ్స్ రాకుంటే అనేక మంది విధవరాళ్ళు, అనాధపిల్లలు ఇబ్బందులకు గురౌవుతారన్నారు. తాను ఏ పదవులు కోరుటకు ప్రజాశాంతి పార్టీని పెట్టలేదన్నారు. తన పార్టీని గెలిపిస్తే తానే పదవి చేపట్టనన్నారు. అర్హత గలవారికే తన పార్టీలో పెద్దపీట వేస్తానన్నారు. మనం దేవుడిపై ఆధారపడిన వారం అని చెప్తూ దేవుడంటేనే గొప్పవాడు మరియు గొప్పకార్యాలు చేసేవాడన్నారు. అందువల్ల మీరు ఇంట్లో కూర్చొని ప్రార్థించండి! నేను పనులు చేసుకుపోతుంటానని చెప్పారు. బైబిల్లో యేసు చెప్పిన పాములవలే వివేకం కలిగి ఉండాలన్నది నాకు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే అర్థమయిందన్నారు. బాబు పాలనలో 9 ఏండ్లు ఏ గర్జనలు లేవు. ఇప్పుడు నన్ను బట్టి బి.సి. గర్జనంటున్నాడని ప్రతిపక్షానికి చురకంటించారు. కేవలం 16 మంది ఎం.ఎల్.ఏ.లతో టి.ఆర్.ఎస్. ఎంత ప్రభంజనం సృష్టిస్తుందో చూస్తున్నాం. అందువల్ల మనలో కూడా ఎం.ఎల్.ఏలు ఉంటే మరెన్నో ప్రభంజనాలు సృష్టించవచ్చని చెప్పారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో క్రైస్తవుల్లో కొందరైనా శాసన సభకు వెళ్ళాలని చెప్పారు. అందుకు అందరం ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం మీరంతా ఇప్పటినుండే మీ ప్రార్థనలలో గుర్తుంచుకోవాలని విన్నవించారు. సువార్త ప్రకటిస్తూ, ప్రార్ధనలు చేస్తూ మనమంతా ఏకంగా కూడితే అక్రమార్కులందరు అవుట్ మనమంతా ఇన్ అని ఛలోక్తిగా చెప్పారు. అన్నీ మనం అనుకున్నట్లు జరిగితే ప్రతి నియోజకవర్గానికి హాస్పటల్, స్కూళ్ళు వస్తాయన్నారు. ఓటర్ల నాడిని గూర్చి వివరిస్తూ లెక్కలు చెప్పారు. తద్వారా రాజకీయ గుణాంకాల్లో తానెవరికి తీసిపోనని నిరూపించారని కూడిన పాస్టర్లనేకులు చెప్పుకుంటున్నారు. సువార్త బలపడాలని తద్వారా అనేకులకు మేలు జరుగుతుందని చెప్పుట మా బోటివారికి సంతోషాన్ని కలుగజేసిందని పాస్టర్లు తెలియజేసారు. తన పార్టీలో బడుగువర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. అందరూ సమానమే అనేది తన పార్టీలో కనబడుతుందని కె.ఎ.పాల్ చెప్పారు. కూటమి ముగిసిన తర్వాత అందరికు ప్రేమవిందు ఏర్పాటు చేసారు. ఆంధ్రా అంతటా తానీవిధంగా ఏర్పాటు చేస్తున్నాని మీరంతా తాను చేస్తున్న ప్రయత్నాల్లో పాలుపంచుకోవాలని కె.ఎ.పాల్ చెప్పారు. రాబోయే రోజులు మనవేనని కె.ఎ.పాల్. చెప్పారు. సభాప్రాంగణంలో వాడి వేడి కన్పడిందని కొందరు కాపర్లు చెప్పుకున్నారు. చూడాలి మరి రాబోయే రోజుల్లో ప్రభువేంచేయనున్నారో!




## పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న

## బైబిలు వాక్యాన్ని నెరవేర్చండి! చందాలు పంపండి!



**Statement about ownership and other particulars about The News Paper**

**FORM - IV**

**CHRISTAVANAADU**

TELUGU FORTNIGHTLY

| | | |
|---|---|---|
| Place of Publication | : | Visakhapatnam |
| Periodicity of its Publication | : | Fortnightly |
| Printer's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 17-108,Sajayagandhi colony Hanumanthvaka Jn. Visakhapatnam -530 040 |
| Publisher's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 17-108,Sajayagandhi colony Hanumanthvaka Jn. Visakhapatnam -530 040 |
| Editors' Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 17-108,Sajayagandhi colony Hanumanthvaka Jn. Visakhapatnam -530 040 |

I, **Yenuganti Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2008** Sd/- **Yenuganti kanaka Raju**


## దైవాత్మ కలిగిన వారికే బైబిలు అర్ధమవుతుంది!

**✶ మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు ఆ ఆత్మ అన్నిటిని దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు.** పరిశుద్ధాత్మ నడిపింపుతో బైబిలు వ్రాయబడింది. దేవుని జ్ఞానమైన బైబిలును ఎవరూ విబేధించలేనట్లు చెప్పేవారికి పరిశుద్ధాత్మ నడిపింపు లేదందుమా? అట్లనరాదు. పరిశుద్ధాత్మ అభిషేకం ఉన్నవారికే బైబిలులో ఉన్న "దేవుని మనస్సు" తెలుస్తుంది. వారు తమ కుటుంబాన్ని బైబిలు ఎరుగుటకే ప్రోత్సహిస్తారు. తద్వారా దేవునికే మహిమ. క్రీస్తుశిష్యులు "లోకంలో ఏమీ లేని చిన్నవారైననూ" వారు భూమిని తలక్రిందులు చేసే ఘనకార్యాలు చేసారు. నాటినుండి నేటివరకును మరేనాటికైనా కనబడే అక్షరసత్యమిది. క్రైస్తవులని చెప్పుకుంటూ ఆస్తులు కూర్చుకొనుటయందు ఆనందించుట కాదు, ఆత్మల రక్షణకై "సువార్త" ప్రకటించాలి. తమతరము వారికి సేవచెయాలి. తద్వారా దేశసౌభాగ్యంలో పాలుపంచుకోవాలని లేఖన పండితులు చెబుతున్నారు. సువార్త నెపంతో లక్షాధికారులగుటకే అధికులు ప్రాధాన్యతనిస్తున్నారనే లోకుల మాటను నిజం చేస్తారా? ఆలోచించండి! క్రీస్తు సేవ పేరున జీవితాంతం ఒకే చోట "నాలుగు గోడల" మధ్యన బ్రతికేస్తూ సువార్తను బంధిస్తుంటే ప్రభువు వాక్యం " శీఘ్రముగా" వ్యాపించాలన్న దేవుని కోరికను తీర్చెదెవరు? అని పశ్నిస్తున్న వారికేం జవాబు చెప్పాలి. సువార్తికులను సువార్తా పత్రికలను బలపరచండి. మన ప్రభువైన యేసుక్రీస్తు మనల్ని నమ్మి అప్పగించిన ఒకే ఒక పని సువార్త చేయమని. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి క్రైస్తవ కుటుంబంపై ఉంది తెలుసుకోండని పదే పదే ప్రకటించుచు దేవుని కార్యాలయందు ఆసక్తి ప్రేమ గలవారి మాటలను గౌరవించాల్సిన అవుసరత లేదందుమా? ఆలోచించాలి. **✶ దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని "మరి ఎవనికిని" తెలియవు**

**దుష్టాత్మ కలిగిన వారు సేవను పాడుచేయుటకై సేవకులను లోకాశలతో పెంచుతూ ముంచుతారు జాగ్రత్త సుమా!**

**ఎందరినో సంప్రదించి క్రైస్తవనాడులో వ్రాయబడుతున్న వివరణలను బట్టి దైవాత్మ కలిగిన వారెవరో, దుష్టాత్మ కలిగిన వారెవరో గ్రహిస్తూ లేఖనాలతో సరిపోలుస్తూ ప్రభుసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.**


# ఇహాము x పరము

త్వ ర లో

**అంశాలు : 1) బిషప్- ఒక వివరణ. డాక్టరేట్- అంత సులువా?**

**రెవరెండ్- ఇంతచీపా? తండ్రిగారు- దేవునికెంత అవమానమో!**

**2) అమెరికా మొదలగు విదేశీయులందరు దేవుని పిల్లలు కారా?**

**ఒకప్పుడు వారంటే ఛీత్కారమా? ఇప్పుడవుసరమా? ఇదేంచోద్యం!**

**పై వాటిపై అనేక సందేహాలు వెలిబుచ్చిన అసంఖ్యాక పాఠకులకు లేఖనాలనుబట్టి వివరించు సంపూర్ణ వివరణే "పరలోకపు పేరడీ కథలు". చదవండి! చదివించండి!!**

**"బైబిల్ కాలేజీల బండారం" మరియు**

**"ఆర్ఫనేజ్ హోమ్స్"(అనాధపిల్లల శరణాలయాలు) పై సంచలనాత్మక వివరణ**


## ✶ వారెరుగని త్రోవలలో వారిని నడిపింతును